తెలుగు దినపత్రిక

ప్రభాత

jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 13
పేజీలు : 8
వెల : 4

మల్కాజిగిరి

మంగళవారం, 25-07-2023



విలేకర్లు కావలెను

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com

9391 544 889 call me



2 వీఆర్ఏలకు 'పే స్కేలు'






6 ఆ హామీల సంగతేంటీ





7 ప్రాజెక్టులకు జలకళ

# నిండు కుండలా ప్రాజెక్టులు

జిల్లాలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల సాగునీటి వనరులు జలకళను సంత రించుకున్నాయి. భారీ వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు, వ్యవసాయ బావుల్లోకి పుష్కలంగా నీరు చేరింది. చెక్‌డ్యామ్‌లు పొంగి ప్రవహిస్తున్నాయి. వారం రోజుల క్రితం వరకు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. భారీ వర్షాల వల్ల సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఈ సీజన్‌లో సోమవారం వరకు **447.2** మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉండగా, **571, 1** మిల్లీ మీటర్ల వాన పడింది. సిరికొండలో ఎక్కువగా ఇప్పటి వరకు **735.7** మిల్లీ మీటర్లు, ఇచ్చోడలో **729** మిల్లీ మీటర్లు, ఇంద్రవెల్లిలో **710.4** మిల్లీ మీటర్లు, గుడిహత్నూర్‌లో **624.8** మిల్లీ మీటర్లు, ఉట్నూర్‌లో **671.7** మిల్లీ మీటర్లు, నార్నూర్‌లో **600.9**, నేరడిగొండలో **600.8** మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సాత్నాల, మత్తడి ప్రాజెక్టుల్లోకి ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో సోమవారం అధికారులు గేట్లు ఎత్తి నీటిని బయటకు వదిలారు. ప్రాజెక్టుల్లో నీరు సమృద్ధిగా ఉండడంతో వానకాలం, యాసంగి పంటలకు పుష్కలంగా నీరు అందనుంది. రైతులు రెండు పంటలు సాగు చేస్తున్నారని, వానకాలం, యాసంగిలో పంటల సాగు విస్తీర్ణం కూడా పెరుగుతుందని అధికారులు అంటున్నారు.




2 లో




# వందకు చేరిన పేపర్ లీక్ కేసు నిందితులు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్ వ్యవహారంలో నిందితుల అరెస్ట్ కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటి వరకు 90మంది నిందితులను సిట్ అరెస్ట్ చేసింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పేపర్ లీక్‌తో మొదలైన కేసు దర్యాప్తు రకరకాల మలుపులు తిరిగింది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్ వ్యవహారంలో నిందితుల సంఖ్య 100కు చేరువలో ఉంది. ఇప్పటికే ఈ కేసులో 90 మందిని సిట్ దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. పేపర్ లీక్ వ్యవహారం మొదట గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రాలకు మాత్రమే పరిమితం అయ్యిందని భావించినా మరో నాలుగు పరీక్షల ప్రశ్నాపత్రాలు కూడా లీకైనట్లు అధికారులు గుర్తించారు.పేపర్ లీకేజీ విషయం వెలుగు చూసిన తర్వాత ఈ వ్యవహారంతో ప్రమేయం ఉన్న వారు తప్పించు కోడానికి రకరకాల ప్రయత్నాలు చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన భార్యాభర్తలు సిమ్‌కార్డులు మార్చేసి పుణ్యక్షేత్రాలకు తిరిగారు. చివరకు పోలీసులకు చిక్కి నేరం అంగీకరించారు. వారు ఇటీవల బెయిల్‌పై బయటకొచ్చారు. ఈ కేసులో సాంకేతిక ఆధారాలు లభించడంతో తప్పించుకోలేమనే ఉద్దేశంతో తప్పు చేశామని ఒప్పుకుని లొంగిపోతున్నారు.కేసు దర్యాప్తు తుది దశకు చేరడంతో గత 20 రోజుల వ్యవధిలో 15 మంది తమ తప్పును అంగీకరించి లొంగిపోయారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి ప్రవీణ్, రాజశేఖర్‌లతో మొదలైన అరెస్టులు ఆ తర్వాత కొనసాగుతున్నాయి. ఈ కేసులో ఇప్పటివరకు 90 మంది నిందితులను అరెస్ట్ చేశారు. మరో 10 మందిని నెలాఖరులోగా అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్నారు.ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన వెంటనే న్యాయస్థానంలో మరో ఛార్జిషీట్ దాఖలు చేస్తామని సిట్ అధికారులు వివరించారు. ఈ ఏడాది మార్చిలో టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాలు బహిర్గతమైనట్టు బేగంబజార్ పోలీసులకు సమాచారం అందింది. ప్రాథమిక దర్యాప్తులో లభించిన సమాచారం ఆధారంగా తొలుత 12 మందిని అరెస్ట్ చేశారు.కమిషన్ కార్యదర్శి వ్యక్తిగత సహాయకుడు ప్రవీణ్‌కుమార్‌ను పేపర్‌లీక్ వ్యవహారానికి సూత్రధారిగా తేల్చారు. నెట్ వర్క్ అడ్మిన్ రాజశేఖర్‌రెడ్డి సాయంతో పేపర్లు లీక్ చేసి విక్రయించినట్లు గుర్తించారు. కేసు సిట్‌కు బదిలీ అయ్యాక పోలీసులు ఇందులో ఒకరి నుంచి మరొకరికి ఉన్న లింకులను ఛేదిస్తూ 30 మందిని గుర్తించారు.కమిషన్ కాన్ఫిడెన్షియల్ సెక్షన్ ఇన్‌ఛార్జి శంకరలక్ష్మి డైరీ నుంచి తాను ఐడీ, పాస్‌వర్డ్ తస్కరించినట్టు ప్రవీణ్‌కుమార్ పోలీసుల దర్యాప్తులో వెల్లడించినా, ఆమె డైరీలో ఈ వివరాలు ఉన్నట్లు ఆధారాలు లభించలేదు. దీంతో హ్యాకింగ్ ఇతర మార్గాల్లో అక్రమంగా ప్రశ్నాపత్రాలు సేకరించి ఉంటారని అనుమానిస్తున్నారు.

# ఇక వీఆర్ఏ వ్యవస్థల రద్దు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. నీరటి, మస్కూరు, లష్కర్ వంటి పేర్లతో పిలుస్తూ భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా మిగిలిన విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ) వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలుగా పనిచేస్తున్న సిబ్బందిని విద్యార్హతల ఆధారంగా ఇతర శాఖల్లో క్రమబద్ధీకరిస్తామని ఆయన తెలిపారు. తొలగించిన వీఆర్ఏలు అందరినీ అర్హతల ఆధారంగా పురపాలక, మిషన్ భగీరథ, నీటిపారుదల తదితర శాఖల్లో సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సోమవారం జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సీఎం కేసీఆర్ ఆదేశించారు. వీఆర్ఏల క్రమబద్ధీకరణ అంశంపై సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం కేసీఆర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.'కాలానుగుణంగా కనుమరుగవుతున్న వృత్తుల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. ఈ క్రమంలోనే వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తున్నాం. గ్రామాల్లో వ్యవసాయ అభివృద్ధికి నీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం, గ్రామ రెవెన్యూ, ఇతర విభాగాల అవసరాల కోసం తొలినాళ్లలో వీఆర్ఏ వ్యవస్థ ఏర్పాటైంది. నేడు మారిన పరిస్థితుల్లో వీఆర్ఏ వృత్తికి ప్రాధాన్యత తగ్గింది. ఈ నేపథ్యంలో వారిని రెవెన్యూ శాఖలో క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకుంటున్నామని' సీఎం కేసీఆర్ తెలిపారు.ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 20,555 మంది వీఆర్ఏలు పనిచేస్తున్నారు. వారిలో నిరక్షరాస్యులతోపాటు ఏడో తరగతి,


మిగతా 2 లో





Jayabheridaily.com

ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....



అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం

9391 544 889 call me


# కేంద్రం నిర్లక్ష్యం.. రాష్ట్రం ఔదార్యం


3 లో




# హైదరాబాద్ లో భారీ వర్షం, ఇళ్ల నుంచి బయటకు రావొద్దు

హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. రోడ్లు జలమయం అయ్యి పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుంచి బయటకు రావొద్దని డీఆర్ఎఫ్ హెచ్చరించింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ సూచించింది. సహాయక చర్యల కోసం 04021111111, 9000113667 నంబర్లను సంప్రదించాలన్నారు. రాగల మూడు గంటలపాటు హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుస్తోందని వాతావరణ శాఖ వెల్లడించింది. భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఇప్పటికే హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం లో కురిసిన భారీ వర్షం నేపథ్యంలో సూపరింటెండింగ్ ఇంజినీర్లతో, చీఫ్ జనరల్ మేనేజర్లతో ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్ సరఫరా పరిస్థితిని టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమా రెడ్డి సమీక్షించారు. విద్యుత్ సమస్యలకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 1912, 100, 7382071574, 7382072106, 7382072104నెంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్ కు సంప్రదించే వినియోగదారులు తమ బిల్లుపై ఉన్న USC నెంబర్ ను సిద్ధంగా ఉంచుకోగలరన్నారు. ఎక్కడైనా రోడ్ మీద, నీటిలో విద్యుత్ తీగ పడి ఉన్న యెడల ఆ తీగను తొక్కడం గానీ, వాటి మీద నుంచి వాహనాలు నడపడం చేయరాదన్నారు. ఒక వేళ ఎక్కడైనా వైర్లు తెగిపడ్డట్టు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి గాని, కంట్రోల్ రూమ్ కు ఫిర్యాదు చేయాలన్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

మొదటిపేజీ తరువాయి

## ఇక వీఆర్ఏ వ్యవస్థల రద్దు

పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఉన్నత చదువులు చదివినవారూ ఉన్నారు. వారి విద్యార్హతల ఆధారంగా ఉద్యోగ కేటగిరీలను నిర్ధారించి ఆయా శాఖల్లో భర్తీ చేస్తాం. ఉన్నత చదువులు చదివి ప్రమోషన్లకు అర్హులైన వారిని అందుకు అనుగుణమైన పోస్టుల్లో నియమిస్తాం. అలాగే 61 ఏళ్ల వయసుపైబడిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. దీనితోపాటు 61 ఏళ్లలోపు వయసు ఉండి 2014 జూన్ 2న తర్వాత ఏదైనా కారణంతో మరణించిన వీఆర్ఏల వారసులకు కూడా ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ఆయన ప్రకటించారు. వీరి వివరాలను త్వరగా సేకరించి వారి అర్హతలు, ప్రభుత్వ నిబంధనల మేరకు వివిధ శాఖల్లోని ఉద్యోగాల్లో సర్దుబాటు చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు.

**నాలుగు వ్యవస్థల్లో సర్దుబాటు**

ఆర్ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తూ సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా ఉన్న వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. వీఆర్ఏలుగా పనిచేస్తున్న ఉద్యోగులను రెవెన్యూ శాఖలో సూపర్ న్యూమరరీ పోస్టుల్లో క్రమబద్ధీకరించనున్నట్టు వెల్లడించారు. వీఆర్ఏలు ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్దీకరణ చేస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 20,555 మంది వీఆర్ఏలు పనిచేస్తున్నారన్నారు. వీరిలో నిరక్షరాస్యులు, వివిధ విద్యార్హతలు కలిగిన వారు ఉన్నారన్నారు. అందువల్ల విద్యార్హతను బట్టి ఉద్యోగ కేటగిరీలను నిర్ధారిస్తామని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా వారందరినీ వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తామని సీఎం తెలిపారు. ఉన్నత చదువులు చదివి ప్రమోషన్లకు అర్హులైన వారికి, వారి విద్యార్హతకు తగిన పోస్టుల్లో భర్తీ చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏలు వారి వారసులకు కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయించారు. జూన్ 2, 2014 నాటికి 61 ఏండ్ల లోపు ఉండి ఏ కారణం చేతనైనా వీఆర్ఏ విధులు నిర్వహిస్తూ మరణిస్తే... వీఆర్ఏ వారసులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. చనిపోయిన వీఆర్ఏల వారసుల వివరాలు, వారి విద్యార్హతలు త్వరలోనే సేకరించాలని అధికారులను ఆదేశించారు. వీరిని కూడా నిబంధనల అనుగుణంగా వివిధ శాఖల్లో సర్దుబాటు చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు.

# నిండు కుండలా ప్రాజెక్టులు



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణతోపాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ నిండుగా మారాయి. ఎక్కడ చూసినా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా కృష్ణా పరీవాహక ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఆలమట్టిలోకి లక్షా 7 వేల 769 క్యూసెక్కులు ప్రవాహం ఉండగా... నీటిమట్టం 54.56 టీఎంసీలకు చేరుకుంది. 6,671 క్యూసెక్కులు దిగువకు విడుదల అవుతున్నాయి. జూరాలకు 41,925 క్యూసెక్కుల ప్రవాహం ఉండగా.. ప్రాజెక్టులో పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలకు గాను ఆదివారం రోజు 8.75 టీఎంసీల నీటిమట్టం ఉంది. 8,904 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ కు 5,081 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రాజెక్టు నీటిమట్టం 17.80 టీఎంసీలకు చేరింది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రాజెక్టులకూ వరద ప్రవాహాలు పెరిగాయి. శ్రీరామ సాగర్ ప్రాజెక్టుకు లక్షా 21 వేల 8 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా... 882 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 90.31 టీఎంసీలకు గాను 6.35 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు 48,475 క్యూసెక్కులు. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 22,440 క్యూసెక్కుల వరద వస్తోంది. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు ప్రస్తుతం 5,917 క్యూసెక్కుల వరద వస్తుండగా 385 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా ప్రస్తుతం 21.04 టీఎంసీలకు చేరుకుంది. మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజీకి 5,49,210 క్యూసెక్కుల వరద వస్తుండగా... 5.49 లక్షల క్యూసెక్కుల నీటిని 75 గేట్ల ద్వారా వదులుతున్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద ఆదివారం రోజు ఎగువ, దిగువ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుదుత్పత్తి కొనసాగించారు. ఎగువన ఐదు, దిగువన నాలుగు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేశారు. సాయంత్రానికి ఎగువన 175 మెగావాట్లు ఉత్పత్తి చేయగా.. దిగువన 145 మెగావాట్లు ఉత్పత్తి చేసినట్లు జెన్ కో ఎస్ఈ రామ సుబ్బారెడ్డి తెలిపారు. అలాగే తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం అయిన ఆదిలాబాజ్ జిల్లా జైనథ్ మండలం డొల్లార వద్ద 44వ నంబర్ జాతీయ రహదారిపై 14 గంటల పాటు వాహనాల రాకపోకలుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాదాపు దశాబ్దం కాలం తర్వాత 50 అడుగుల ఎత్తు ఉండే వంతెనను తాకుతూ పెన్ గంగా నది ప్రవహించింది.

వరద ఉద్ధృతి క్రమంగా పెరగడంతో శనివారం రాత్రి 8 గంటలకు వంతెనపై వాహనాల రాకపోకలను నిలిపి వేశారు. జైనథ్ తహసీల్దార్ రాఘవేంద్ర రావు, ఎంపీడీఓ గజానన్ రావు, సీఐ నరేష్ కుమార్ లతో కూడిన అధికారుల బృందం రాత్రంతా అక్కడే ఉండి పరిస్థితులను అంచనా వేసింది. ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఏర్పడకుండా చర్యలు తీసుకుంది. ఎన్ హెచ్ఐ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలోని అధికారుల బృందం ఆదివారం ఉదయం పెన్ గంగా వంతెనతో పాటు వరద ఉద్ధృతిని పరిశీలించింది. అప్పటి వరకు 5 లక్షల క్యూసెక్కులు ఉన్న వరద ప్రవాహం క్రమంగా తగ్గుముఖం పట్టడంతో ఉదయం 10 గంటలకు వాహనాల రాకపోకలను అనుమతించారు. అప్పటికే ఇటు ఆదిలాబాద్ అటు మహారాష్ట్ర వైపు దాదాపు 20 కిలో మీటర్ల మేర రెండు వరుసల్లో వేల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.

ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రానమ్మ, కలెక్టర్ రాహుల్ రాజ్ పెన్ గంగ వరద ఉద్ధృతితో పాటు ఎగువన ఉన్న చనాఖాకొరాటా బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. పెన్ గంగ ఉద్ధృతి కారణంగా కలుగుతున్న నష్టాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# మారుతున్న రాజకీయ సమీకరణాలు

**జయభేరి, హైదరాబాద్ :**




తెలంగాణలో కాంగ్రెస్ ఎదుగుతున్న వైనం చూస్తే వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ లానే కనిపిస్తున్నాయి పరిస్థితులు. కన్నడనాట ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ అనూహ్యంగా బలం పుంజుకుంది. కాంగ్రెస్ ధాటికి బీఆర్ఎస్, బీజేపీలు కుదేలయ్యాయి. రేవంత్ రెడ్డి తో పాటు ఉత్తమ్, భట్టి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఒక్కసారిగా ఫుల్ ఆక్టివ్ అయిపోయారు. కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణలో గత వైభవం వచ్చినట్టే కనిపించింది. పొంగులేటి, జూపల్లి లు ఏ పార్టీ లో చెరతారో అని నెలల కాలంగా గడిచిన సస్పెన్స్ కు కూడా కాంగ్రెస్ తెరదించింది. ప్రభంజనం లాంటి చేరికతో పొంగులేటి కాంగ్రెస్ పార్టీ లో కొత్త జోష్ నే నింపారు. ఆ తర్వాత వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిల కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న సంకేతాలు ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అనే పరిస్థితి తటస్థించింది. అప్పటివరకు ప్రతిపక్ష పార్టీ తామే అని అనుకున్న బీజేపీ మూడో స్థానానికి దిగిపోయింది. వచ్చే ఎన్నికల రేస్ లో బిజెపి అసలు నిలదొక్కుకుంటుందా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అందుకు కారణం కూడా లేకపోలేదు. కర్ణాటక ఎన్నికల తర్వాత అక్కడ బీజేపీ ఓడిపోవడంతో దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల లో బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. ఆ లిస్ట్ లో తెలంగాణ కూడా ఉంది. అప్పటికే పార్టీ లో అంతర్గత కుమ్ములాటలతో ప్రణాళికా లోపాలతో సాగుతున్న బిజెపి ఒక్కసారిగా సైలెంట్ అయిపోయింది. పార్టీ నేతలు, పార్టీ క్యాడర్, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ అందరూ ఎన్నడూ లేని నిశ్శబ్దానికి లోనయ్యారు. ఓ విధంగా చూస్తే తెలంగాణ బిజెపి శ్మశాన వైరాగ్యానికి లోనైందా అని కూడా అనిపించింది. ఈ పరిస్థితి నుంచి గట్టెక్కడం ఎలా అనుకున్న పార్టీ పెద్దలకి అంతర్గతంగా నెలకొన్న కోట్లాటలకు చెక్ పెట్టాలన్న ఆలోచన కలిగింది. తరచూ ఢిల్లీ వేదికగా జరుగుతున్న కంప్లైంట్ ల పర్వానికి ఫుల్ స్టాప్ పెట్టాలనుకుంది. అదే.. బండి సంజయ్ గత రెండేళ్ల కాలంగా తెలంగాణ మాజీ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ పై సొంత పార్టీ అభ్యర్థుల నుంచి ఎన్నో ఆరోపణలు వచ్చాయి. నియంత నిర్ణయాలు, పార్టీ పెద్దలకు గౌరవం ఇవ్వకపోవడం, ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకోవడం, బీఆర్ఎస్ పార్టీ కి ఏజెంట్ లా వ్యవహరిస్తున్నాడు అంటూ పదే పదే అతనిపై ఆరోపణలు రేగాయి. బండి సంజయ్ మాత్రం వాటిని ఖాతరు చేయకుండా తన పనిని తాను చేసుకుంటూ పోయాడు. అతను చేస్తున్న పనులు పార్టీ కి ప్లస్సే అవుతున్నాయి కాబట్టి ఇతరుల కంప్లయింట్ లను బేఖాతరు చేస్తూ వచ్చారు ఢిల్లీ పెద్దలు. కానీ.. గత నెల రోజుల్లో జరిగిన పరిణామాలు, పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్ ను చూసి ఒక్కసారిగా నిద్రలేచారు బీజేపీ పెద్దలు. కొట్లాటలతో కొనసాగితే రేస్ లో కాదు కదా.. కనీసం పది స్థానాలు కూడా గెలుస్తామో లేదో అన్న అంచనాలకు వచ్చారు పెద్దలు. వెను వెంటనే.. తెలంగాణ లీడర్లు కోరుకున్న విధంగా మార్పులు చేర్పులకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా ముందు అధ్యక్షుడిని మార్చారు. బండి సంజయ్ ని అధ్యక్ష పదవి నుంచి తప్పించాక ఆ పార్టీ క్యాడర్ లో చీలికలు స్పష్టంగా కనిపించాయి. ఓ వైపు వ్యక్తి భజనకు తావు లేని పార్టీ గా చెప్పుకునే బీజేపీలో బండి సంజయ్ మార్క్ పాలిటిక్స్ కనిపించాయి. అతని నుంచే పార్టీకి లోభం కలిగింది అంటూ బండి క్యాడర్ విపరీతమైన ట్రోల్స్ చేసింది. దాంతో బండి పై విపరీతమైన సింపతీ ఏర్పడింది. రెండు రోజుల క్రితం జరిగిన అధ్యక్ష పదవి స్వీకార కార్యక్రమం లో బండి సంజయ్ బాహాటంగానే తన ఆవేదనని వెలిబుచ్చాడు. అంతే కాకుండా ప్రోగ్రామ్ మధ్యలోనే వెళ్ళిపోయాడు కూడా అని తెలిసింది. తెలంగాణ బీజేపీ సర్కిల్స్ లో కొన్నాళ్ళ పాటు ఈ బండి వేవ్ కొనసాగేలా కనిపిస్తోంది. ఎన్నికల వరకు ఈ చీలికలు కొనసాగితే పార్టీకి నష్టం జరుగుతుందని అనడంలో సందేహం లేదు. ఒక్క బండి సంజయ్ నే కాదు.. బీజేపీ సీనియర్ లీడర్ విజయశాంతి కూడా మొన్న కిషన్ రెడ్డి అధ్యక్ష పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు. ఈటెల రాజేందర్ కు ఎన్నికల నిర్వహణ కమిటీ బాధ్యతలు అప్పజెప్పడం, పార్టీ లో దశాబ్దాల కాలంగా ఉన్న తనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అదే వేదికపై ఉండటం ఇలా రకరకాల కారణాలు చెప్పి విజయశాంతి వెళ్ళిపోవడం వంటి ఘటనలు జరిగాయి. బండి, విజయశాంతిలు తమ అసంతృప్తిపై బయటపడ్డారు కానీ.. బండి ని తప్పించినందుకు నిరుత్సాహంలో ఉన్న మరికొందరు బయటపడలేకపోతున్నారు అని పార్టీ వర్గాలలో చర్చలు జరుగుతున్నాయి. అధ్యక్షుడు మారిన తర్వాత తమ పరిస్థితి ఏంటని పాత ఆశవహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీళ్లందరినీ ఎవరు సమన్వయం చేసుకుంటూ పోతారు అనేది యక్షప్రశ్న. ఇప్పుడిప్పుడే చేరికల కమిటీ పగ్గాలు చేతికి వచ్చాయి కాబట్టి ఈటెల ఏం చేస్తారు? బండి వర్గం వల్ల పరిస్థితి ఏంటి? కిషన్ రెడ్డి, ఈటెలలు పార్టీ ని సమన్వయంగా ముందుకు తీసుకెళ్తారా? బీజేపీలో గేమ్ స్పిరిట్ తిరిగి నెలకొంటుందా? ప్రస్తుతం నెలకొన్న బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ వంటి వాతావరణాన్ని బీజేపీ మార్చగలుగుతుందా? ఈ ప్రశ్నలకి రానున్న కాలం సమాధానం చెప్తుంది.

# ట్రయాంగిల్ ఫైట్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం




**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వివిధ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే టిక్కెట్ల కోసం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేతల్లో తీవ్ర పోటీ నెలకొంది. అయితే ఇందుకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం మినహాయింపు కాదు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తెలంగాణ రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీఎస్ఈడబ్ల్యూఐడీసీ) చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి మధ్య ఇటీవల జరిగిన విభేదాలు పార్టీ వర్గాల్లోనూ, అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ తమ ఉనికిని చాటుకునేందుకు అభ్యర్థులు ఎలా ప్రయత్నిస్తున్నారనేది తెలిసింది జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ వ్యక్తిగత సహాయకుడు సుబ్బారావు, ఇతర వ్యక్తుల పై ఇటీవల మధురనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బోనాలు వేడుకల బ్యానర్‌పై ఎమ్మెల్యేది ఫొటో చిన్నపాటిది పెట్టారంటూ బీఆర్ఎస్ కార్యకర్త గణేష్‌సింగ్‌పై దాడికి పాల్పడ్డారు. మాగంటి గోపీనాథ్ 2014 ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి టీడీపీ టికెట్‌పై గెలిచి ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. ఆ తర్వాత 2018లో బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసి విజయం సాధించారు. 2018 నుండి పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. మూలాల ప్రకారం.. గోపీనాథ్‌తో పాటు, అదే నియోజకవర్గం నుండి పార్టీ టికెట్ కోసం ఇద్దరు కొత్త అభ్యర్థులు ఉన్నారు. వారిలో ఒకరు టీఎస్ఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, మరొకరు మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్. వచ్చే ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసేందుకు శ్రీధర్‌రెడ్డి, ఫసియుద్దీన్‌లు దూకుడుగా లాబీయింగ్ చేస్తున్నారు. శ్రీధర్ రెడ్డి 2018లో బీజేపీ టికెట్‌పై పోటీ చేసి విఫలమై ఆ తర్వాత భారత రాష్ట్ర సమితిలో చేరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మైనారిటీ వర్గీయుల ప్రభావం గణనీయంగా ఉంది. ఏఐఎమ్ఐఎమ్ జూబ్లీహిల్స్ నుంచి తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను కూడా బరిలోకి దింపింది. అయినా అతను గెలవలేకపోయాడు. మరి వచ్చే ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ ఎవరిని నిలబెడుతుందో తెలియాలంటే.. మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

## రాజాసింగ్ అడ్డాలో రాజకీయం



**జయభేరి, హైదరాబాద్ :**

బీజేపీ నుంచి రాజాసింగ్ ను సస్పెండ్ చేసింది ఆ పార్టీ అధిష్టానం. ప్రస్తుతం సొంతంగానే ముందుకెళ్తున్నారు రాజాసింగ్. సస్పెన్షన్ ఇష్యూ అలాగే ఉంది. అయితే అదే పార్టీకి చెందిన ఓ యువనేత తెగ తిరిగేస్తున్నారు! ఈసారి టికెట్ తనదేనన్న ధీమా వ్యక్తం చేస్తుండటం ఆసక్తిని రేపుతోంది. గోషామహల్... నాడు కాంగ్రెస్... నేడు బీజేపీ..! సింపుల్ గా ఒక్కమాటలో చెప్పాలంటే రాజాసింగ్ అంటే గోషామహల్..! గోషామహల్ అంటే రాజాసింగ్ అన్నట్టు ఉంటుంది కథ..! కానీ సీన్ మారుతోంది. బీజేపీ నుంచి రాజాసింగ్ సస్పెండ్ అయ్యాక.... తెరపైకి కొత్త రాజకీయ సమీకరణాలు వచ్చేస్తున్నాయి. అదే పార్టీకి చెందిన మరో యువ నేత... వేగంగా పావులు కదిపే పనిలో పడ్డారు. తాజాగా ఓ సీనియర్ నేతతో చర్చలు జరపటం, ఆ తర్వాత కొన్ని కీలక వ్యాఖ్యలు చేయటం హాట్ టాపిక్ గా మారింది. ఫలితంగా అసలు గోషామహల్ లో ఏం జరుగుతోంది...? జరగబోతుందనేది..? రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతేడాది ఓ వర్గం మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది బీజేపీ అధినాయకత్వం. ఈ వ్యవహారంలో జైలుకి వెళ్లి వచ్చిన ఆయన.. బయటికి వచ్చారు. అయితే ఆయనపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేస్తారని అందరూ భావించారు. ఇదే విషయాన్ని ఆయన పార్టీ నాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్లారు. పలుమార్లు బహిరంగంగానే ఎత్తివేయాలని కోరారు. రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలు కూడా___ త్వరలోనే ఎత్తివేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. కట్ చేస్తే___ రాజాసింగ్ పై విధించిన సస్పెన్షన్ అలాగే ఉంది. పార్టీకి సంబంధం లేకుండానే ఆయన___. నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. కొద్దిరోజుల పార్టీ మారుతున్నారనే చర్చ జరగా___ అలాంటిందేమి లేదంటూ కొట్టిపారేశారు. ఇదే సీటుపై బీజేపీ యువ నేత విక్రమ్ గౌడ్ కన్నేశారు. ఇతను గోషామహల్ నుంచి ఎమ్మెల్యేగా పని చేసిన మాజీమంత్రి ముఖేష్ గౌడ్ కుమారుడు. తండ్రి చనిపోయిన తర్వాత కూడా విక్రమ్ గౌడ్ కూడా చాలా రోజుల పాటు కాంగ్రెస్ లో ఉన్నారు. కానీ అనంతరం బీజేపీలో చేరారు. ఆయనకంటూ ఓ వర్గం ఉంది. ఈ సీటుపై ఆశగా ఉన్నప్పటికీ... రాజాసింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈ సీటు నుంచి రెండుసార్లు రాజాసింగే గెలిచారు. మరోసారి కూడా ఆయనే బరిలో ఉంటారని అంతా భావించారు. కట్ చేస్తే ఆయన సస్పెండ్ కావటం, ఇప్పటి వరకు ఎత్తివేయకపోవటం వంటి పరిణామాల నేపథ్యంలో___ విక్రమ్ గౌడ్ నియోజకవర్గాన్ని చుట్టుముట్టేస్తున్నారు. ఇటీవలే బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తో భేటీ కావటం, ఆ తర్వాత విక్రమ్ గౌడ్ ను కలిశారు. తాజా పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈటల మీడియాతో మాట్లాడకపోయినప్పటికీ___ ఆ తర్వాత విక్రమ్ గౌడ్ మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ టికెట్ తనకే వస్తుందన్న ధీమాను వ్యక్తం చేశారు. రాజాసింగ్ మద్దతును కూడా కోరాతనని___ ఆయనపై విధించిన సస్పెన్షన్ రాష్ట్ర పార్టీ పరిధిలో లేదంటూ చెప్పుకొచ్చారు. జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని కామెంట్స్ చేశారు. గోషామహల్ లోని తాజా రాజకీయ పరిణామాలపై రాజాసింగ్ ఓపెన్ కావటం లేదు. టికెట్ విషయంపై విక్రమ్ గౌడ్ నుంచి రియాక్షన్ రాగా___ రాజాసింగ్ నుంచి ఎలాంటి రిప్లే వస్తుందనే చర్చ నడుస్తోంది. ఎన్నికలకు మరికొద్దిరోజులు మాత్రమే మిగిలి ఉండటంతో___ బీజేపీ హైకమాండ్ ఎలా ముందుకెళ్లబోతుందనేది టాక్ ఆఫ్ ది గోషామహల్ గా మారింది. నిజంగానే విక్రమ్ గౌడ్ కే ఛాన్స్ ఇస్తుందా..? రాజాసింగ్ విషయంలో మరోలా ఆలోచిస్తున్నారా .? అనేది తేలాల్సి ఉంది___!

## ఎక్కడ పడితే అక్కడ, ఏది పడితే అది మాట్లాడొద్దు..

**జయభేరి, హైదరాబాద్ :**

'ఢిల్లీకి పోయి ఫిర్యాదులు చేయడం ఆపండి.. కిషన్ రెడ్డినైనా ప్రశాంతంగా పని చేసుకోనీయండి' అంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ పెద్దలు సీరియస్ అయ్యారట. దీంతో ఆ పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు కేంద్ర మాజీ మంత్రి, రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్ తాజాగా బండిని పిలిపించుకుని క్లాస్ పీకినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తి ఇలా బహిరంగ వేదికపై నోరు జారడం ఏమిటని ప్రశ్నించినట్టు సమాచారం. రాష్ట్ర పార్టీకి సంబంధించిన అగ్రనేతలందరూ ఉన్న వేదికపై అలా మాట్లాడటం హద్దు మీరినట్టేనని బండికి స్పష్టం చేశారట. బీజేపీలో ఎంతో క్రమశిక్షణ కలిగిన నేతనని చెప్పుకుంటూ ఇలా మాట్లాడటం వెనుక అంతర్యం ఏమిటని నిలదీశారట. పదవిలో ఎవరు ఉండాలో, ఎవరు ఉండొద్దో నిర్ణయించేది అధిష్ఠానమైతే రాష్ట్ర నేతలకు ఎందుకు ముడిపెడుతున్నావని బండిని ప్రశ్నించినట్టు సమాచారం. దీనిపై బండి అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తనను ఏ కారణంగా తప్పించారో అధిష్ఠానం ఎందుకు చెప్పడం లేదని ఆయన అడిగినట్టు సమాచారం. పార్టీకి చేసిన సేవలకు కనీసం జాతీయ స్థాయిలో మంచి పదవి వస్తుందని ఆశిస్తే.. తూతూమంత్రంగా ఓ పదవి ముఖాన పడేశారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది. దీంతో కొన్నాళ్లపాటు మీడియాకు దూరంగా ఉండాలని, ఎక్కడ పడితే అక్కడ, ఏది పడితే అది మాట్లాడొద్దని బండికి జవదేకర్ స్పష్టం చేసినట్టు సమాచారం.

## కమాన్ పూర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జయభేరి, కమాన్ పూర్ :**

కమాన్ పూర్ మండల కేంద్రంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు సోమవారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్భంగా మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ & పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ కమాన్ పూర్ మండలశాఖ ఆధ్వర్యంలో కమాన్ పూర్ స్థానిక బస్ స్టాండ్ వద్ద కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, సర్పంచులు నీలం సరిత, బొల్లపల్లి శంకర్ గౌడ్, కమాన్ పూర్ ఎంపిటిసి 1 కోలేటి చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ మహిళాధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, జూలపల్లి ఉపసర్పంచ్ పోల్దాసరి సాయి కుమార్, మహిళ నాయకురాలు భూపెల్లి జ్యోతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనగంటి రామారావు, పిట్ల గోపాల్, మల్యాల రాంచంద్రం గౌడ్, పెండ్లి నారాయణ, దామెర సంపత్, గడప కృష్ణమూర్తి, మేడగొని విజయ్ గౌడ్, బోనాల మల్లయ్య, తోట వీరయ్య, జంగపల్లి లక్ష్మణ్, కాస రవి, గొడిశెల స్వామి, అనవేన లక్ష్మీరాజం, అంబటి కనుకయ్య, నక్క శంకర్, ఎలబోయిన రాంమూర్తి, ఇరుగురాల తిరుపతి, నరిగే మల్లేష్, ఆకుల బాపు, భూపెల్లి మల్లేష్, పంతకానీ రవి, జంగపల్లి సది, మట్ట నర్సయ్య, మల్యాల తిరుపతి, చిప్పకుర్తి శ్రీనివాస్, సుంచు శ్రీనివాస్, కదారి మల్లయ్య, మహమ్మద్ మొకీద్, గద్దం ప్రకాష్, మెరుగు కుమార్, జంగపల్లి రవి, ఐట్ల పవన్ కళ్యాణ్, మబ్బు హరికృష్ణ, గుమ్మడి శ్రీనివాస్, శ్యామ్ లాల్, సత్యనారాయణ, గుంజపడుగు నరేష్, చెన్నోజు చంద్రశేఖర్, జంగపల్లి సంతోష్, గొడిశెల శ్రవణ్, రమేష్ రెడ్డి, దుర్కి కుమార్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిర్లక్ష్యం.. రాష్ట్రం ఔదార్యం

- ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్.. పనుల జాప్యం సీఎం కేసీఆర్ అసహనం
- ప్రజల సౌకర్యార్థం బీటీ రోడ్డు వేయాలని.. ఆర్ అండ్ బీ మినిస్టర్‌ను ఆదేశించిన సీఎం
- వెంటనే పనులు ప్రారంభించాలని సూచన సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి మల్లారెడ్డి.. పీర్జాదిగూడ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి




**జయభేరి, మేడిపల్లి :**
ప్రజల, వాహనాదారుల అవస్థలను తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఔదార్యం చాటుకుంది. ఐదు సంవత్సరాల కిందట శంకుస్థాపన చేసిన ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు పనుల జాప్యంపై, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై సీఎం కేసీఆర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు వరంగల్ జాతీయ రహదారిపై చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు నత్త నడకన సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు ఈ రోడ్డును ఆధునీకరించాల్సి ఉంటుంది. కానీ ఎలివేటెడ్ కారిడార్ పనులు మరో రెండు మూడేండ్లైనా పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలోనే మంత్రి చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సీఎం కేసీఆర్‌ను కలిసి ఉప్పల్, నారపల్లి రోడ్డు పరిస్థితిని వివరిస్తూ ఓ వినతిపత్రం అందించారు. వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్ ఉప్పల్ నుంచి నారపల్లి సీపీఆర్ఐ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులతో నిమిత్తం లేకుండా, ప్రజల, వాహానాదారుల సౌకర్యార్థం కారిడార్‌కు రెండు వైపుల నాణ్యమైన బీటీ రోడ్డు వేయాలని ఆర్ అండ్ బీ మినిస్టర్ వేముల ప్రశాంత్ రెడ్డిని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఉప్పల్, నారపల్లి మీదుగా యాదాద్రి, వరంగల్ వరకు లక్షల వాహానాలు రాకపోకలు సాగిస్తున్న రోడ్డును వెంటనే ఆధునీకరించాలని, ఎన్నినిధులు ఖర్చు అయినా సరే సాధ్యమైనంత త్వరగా బీటీ రోడ్డు వేయాలని సీఎం కేసీఆర్ మంత్రితో పాటు ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులను సూచించారు. లక్షల మంది ప్రజల వాహానాదారుల ఇబ్బందులను గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నో ఇబ్బందులున్నా.. భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి అప్పగించామని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో చేపట్టిన ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలని, ఐదు సంవత్సరాల కిందట మొదలు పెట్టిన పనులు నేటి వరకు 50శాతం కూడా పూర్తి చేయకపోవడం శోచనీయం అన్నారు. ఉప్పల్, పీర్జాదిగూడ మీదుగా రాకపోకలు సాగించే వాహానాదారుల, ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు కేంద్రం చేయాల్సిన పనులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి మల్లారెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్‌కు, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మేయర్ జక్కు వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి కేటీఆర్ స్ఫూర్తితో..

## 47 మంది విద్యార్థుల చదువులకు చేయూత.. ఉదారతను చాటుకున్న మేయర్
## విద్యార్థుల సమక్షంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు





**జయభేరి, మేడిపల్లి :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ స్మైల్లో భాగంగా 47 మంది విద్యార్థులను చదివించనున్నట్లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి ప్రకటించారు. మంత్రి కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చెరిష్ ఫౌండేషన్, ఐవీవై ఫౌండేషన్, ఏజీఈఎం ఫౌండేషన్ కు చెందిన 47 మంది అనాథ, నిరుపేద విద్యార్థులతో కలిసి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసిన మేయర్ మంత్రి కేటీఆర్ ను స్పూర్తిగా తీసుకొని తాను కూడా 47 మంది విద్యార్థుల చదవులతో పాటు పోటీ పరీక్షల కోసం రెండు సంవత్సరాల పాటు చేయూత అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చెరిష్ ఫౌండేషన్ నిర్వాహకులు డేవిడ్ సుబ్రహ్మణ్యం, కుమార్ రెడ్డి, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద...**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేయర్ జక్కు వెంకట్ రెడ్డి, కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి లాంగ్ లివ్ కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు.



# ఎమ్మార్వో ఆఫీస్ వద్ద బి జె పి నాయకుల ధర్నా

**జయభేరి, మేడిపల్లి :**
మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపులో హడావుడిగా అర్హులైన లబ్ధదారులకు కాకుండా... పారదర్శకంగా లాటరీ ద్వారా కాకుండ, కేవలం అధికార పార్టీ నాయకులు సూచించిన వారికి కేటాయింపు చేశారు. కవునా తక్షణమే వాటిని రద్దు చేసి మళ్ళీ అర్హులైన లబ్ధిదారులకు కేటాయింపు చెయ్యాలని భారతీయ జనతాపార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తరపున సోమవారం మేడిపల్లి మండల ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జదిగుడా కార్పొరేషన్ అధ్యక్షుడు నమిలికొండ అనిల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సీనియర్ నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఇన్చార్జి వేముల నరేందర్ రావు, ఘట్కేసర్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చితరంజన్ రెడ్డి, శ్రీ సుధా, జహీదా బేగం, గీతారాం, రాణి సుధాకర్, సుజాత నాయుడు, ఏనుగు రాజశేఖర్, పల్లె బాలరాజ్, ఆకుల కమలాకర్, మెట్టు మహేందర్ రెడ్డి, వాసుదేవ్, రజిని రెడ్డి, గిరి గౌడ్, ప్రవీణ్ రెడ్డి, పన్నల కరుణాకర్, గిరిబాబు, స్వరూప్, నెల్లపు శ్రీనివాస్, బాల్ రెడ్డి, నవనీత, మోహన్, లచ్చిరాం, ప్రభాకర్ రెడ్డి, మాధవి, అనురాధ, సుజాత రెడ్డి, సుగుణ, నవ్య రెడ్డి, రాజమణి, రాజేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మల్ల రెడ్డి, పారుపల్లి సంతోష్, సంకీర్త, జానీ, పవన్, సాయి, పుష్పలత, రజిత మెదలగునవారు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ చలవతోనే..

## మా భవిత భరోస దొరికింది.. కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు
## మేయర్ వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ముగ్గురు అక్కాచెల్లండ్లు



**జయభేరి, మేడిపల్లి :**
మంత్రి కేటీఆర్ చలవతోనే తమ భవితకు ఓ భరోస దొరికిందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నివసించే అక్కా చెల్లండ్లు తెలిపారు. తమ దీనావస్థపై ఒక్క ట్వీట్‌తో స్పందించి మేయర్ జక్కు వెంకట్ రెడ్డి రూపంలో తమను ఆదుకున్నాడని గుర్తు చేసుకున్నారు. మంత్రి కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం ఫిజియోథెరపిస్టుల సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రి కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వివరాల్లోకి వెళితే... ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని చెన్నారెడ్డి నగర్ లో నివసిస్తున్న వెంకటయ్య, శకుంతలకు ఐదుగురు సంతానం. అందరి పిల్లలాగే ఆ అమ్మాయిల బాల్యం సంతోషంగా గడిచినప్పటికీ వాళ్ల యవ్వనం శాపమైంది. ఐదుగురిలో ముగ్గురు అమ్మాయిల (హేమలత, స్వర్ణలత, మనీష) కాళ్లు, చేతులు అచేతనంగా మారాయి. రెక్క నిండితే గాని డొక్క నిండని ఆ తల్లిదండ్రులు అచేతనులుగా మారిన ఆ ఆడబిడ్డలను తిప్పని దవాఖాన లేదు, మొక్కని దేవుడు లేడు.

**ఒక్క ట్వీట్ తో దొరికిన భరోస..**
"కేటీఆర్ అన్న మీరు ఎంతో మందికి సాయం చేస్తున్నారు. వీళ్లకు కూడా సహాయం చేస్తారని ఆశిస్తున్నాను" అన్న.. అని ఆ ముగ్గురు అమ్మాయిల దీనవస్థపై ఓ వీడియోను జత చేస్తూ శివ ముదిరాజ్ అనే వ్యక్తి మంత్రి కేటీఆర్ కు ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. వెంటనే స్పందించిన మంత్రి కేటీఆర్ పీర్జాదిగూడ మేయర్ జక్కు వెంకట్ రెడ్డికి ఫోన్ చేసి సంబంధిత కుటుంబం వద్దకు వెళ్లి తనతో మాట్లాడించాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో కేవలం 15 నిముషాల వ్యవధిలోనే ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ డైరెక్టర్ డా. విజయలక్ష్మితో కలిసి బాధితుల వద్దకు వెళ్లి మంత్రితో మాట్లాడించారు. వాళ్ల అనారోగ్య సమస్యను మంత్రి కేటీఆర్ కు మేయర్, డా.విజయలక్ష్మి వివరించారు. ప్రభుత్వ పరంగా అందించాల్సిన సాయంతో పాటు స్వతహాగా వైద్య, ఉపాధి, ఆర్థిక పరంగా ఆ కుటుంబంను ఆదుకోవాలని మంత్రి కేటీఆర్ మేయర్ జక్కు వెంకట్ రెడ్డికి సూచించారు.
వెంటనే లక్ష రూపాయల సాయం చేసిన మేయర్ జక్కు వెంకట్ రెడ్డి నాటినుంచి నేటి వరకు వాళ్ల కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు ఆ ముగ్గురు అక్కా చెల్లండ్ల వైద్య పరమైన ఖర్చులను భరిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం తమ ఆరోగ్యం కొంత మెరుగుపడిందని, మంత్రి కేటీఆర్ సర్ ఆదేశాలతో మేయర్ వెంకట్ రెడ్డి సర్ రూపంలో తమకు ఓ భరోస దొరికిందని ఆ ఆక్కా చెల్లండ్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు మేయర్ వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





తెలంగాణ రాష్ట్ర కమీషనర్ & డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (CDMA) గా నియమితులైన సుదర్శన్ రెడ్డి FAC, డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (DTCP) నూతన డైరెక్టర్ గా నియమితులైన దేవేందర్ రెడ్డి లను పీర్జాదిగూడ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది.
**జయభేరి, మేడిపల్లి :**

# డివిజన్లో ఘనంగా "కేటీఆర్"జన్మదిన వేడుకలు



**జయభేరి, మేడిపల్లి :**
తెలంగాణ రాష్ట్ర ఐటీ,మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 47వ పుట్టినరోజు వేడుకలు పీర్జాదిగూడ 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని పలు రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, నాటిన మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేసి డివిజన్లోని నాయకులు వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ... కేటీఆర్ లాంటి ఉద్యమ నాయకుడు,ప్రజా సేవకుడు మనకు మంత్రిగా ఉండడం తెలంగాణ ప్రజల అదృష్టమని,తెలంగాణ ఖ్యాతిని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మారుమోగేలా చేసిన గొప్ప నాయకుడు కేటీఆర్ అని, భావితరాల బంగారు భవిష్యత్తు కోసం కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని,దేశ్ కి నేత కేసిఆర్,రాష్ట్రానికి నేత కేటీఆర్ అని, తెలంగాణలోని సబండ వర్గాల దీవెనలు,ఆశీస్సులు కేటీఆర్ కు ఉంటాయని, కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా 2024 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ ఘన విజయం సాధించి చరిత్ర సృష్టిస్తుందని మద్ది యుగంధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, జగన్నాథం, మహేష్, ధనుంజయ, ప్రమోద్ రెడ్డి, జంగారెడ్డి, యాదిరెడ్డి, ప్రవీణ్, సుదర్శన్ రెడ్డి, రఘురాములు, వెంకట్ రెడ్డి, నరసింహ, శశిధర్, శంకర్, రాజు, రవి, స్వామి, రవీందర్, కాలనీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

# గుండెపోటు.. పక్షవాతంతో బాధపడుతున్న ఓ వెల్డర్ కు ఆర్థిక సహాయం




**జయభేరి, మేడిపల్లి :**
గుండెపోటు వచ్చి చికిత్స పొందుతున్న సమయంలోనే పక్షవాతం వచ్చి కాలు తీసే పరిస్థితిలో ఉన్న ఓ వెల్డర్ కు సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సోమవారం ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకుంది. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ లోని ట్రస్ట్ కార్యాలయంలో కాప్రా కు చెందిన వెల్డర్ పని చేసే సోడబత్తిని నాగేశ్వరావు గత కొంతకాలంగా గుండె జబ్బుతో బాధపడుతూ ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్న సమయంలోనే పక్షవాతం వచ్చి కాళ్లు చేతులు పనిచేయకుండా పోయినవి. దీంతో పాటు షుగర్ లెవెల్ పెరిగి కాలు తీసే పరిస్థితి నెలకొని ఆస్పత్రిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఈరోజు ఆయన కూతురు చైతన్యకు రూ.10 వేల విలువగల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆర్థికంగా పేదవారైయుండి ఇబ్బందులలో ఉన్న వారిని ఆదుకునేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు వై సుందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీకాంత్ కోశాధికారి ఐలయ్య సభ్యులు వీరారెడ్డి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత
జయభేరి



## ఆర్టీసీ ఉప్పల్ డిపో మేనేజర్ గా హెచ్ శ్రీనివాస్

**జయభేరి, మేడిపల్లి :**

ఆర్టీసీ ఉప్పల్ డిపో మేనేజర్ గా హెచ్ శ్రీనివాస్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆర్టీసీ ఉప్పల్ డిపో మేనేజర్ గా విధులు నిర్వర్తించిన ఎం మురళీధర్ రెడ్డి హెచ్ సీ యు డిపోకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో గద్వాల డిపో మేనేజర్ గా పనిచేసిన హెచ్ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీ సంస్థ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సంస్థ సిబ్బంది ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించడంతోపాటు అత్యధిక ఆదాయాన్ని తీసుకువచ్చేలా చైతన్య పర్చనున్నట్లు తెలిపారు.



## 30న పీఎస్ఎల్వీ సీ56 ప్రయోగం

**జయభేరి, శ్రీహరికోట :**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ప్రయోగానికి సిద్ధమవుతున్నది. ఈ నెల 30న పీఎస్ఎల్వీ సీ56 ప్రయోగం చేపట్టనుంది. ఏపీలోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధవన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి 30న ఉదయం 6.30 గంటలకు సింగపూర్‌కి చెందిన డీఎస్ఎస్ఏఆర్ ఉపగ్రహంతోపాటు మరో ఆరు శాటిలైట్లను నింగిలోకి పంపనున్నట్టు ఇస్రో సోమవారం వెల్లడించింది. సింగపూర్ ప్రభుత్వ ఏజెన్సీలకు ఉపగ్రహ ఛాయాచిత్రాల అవసరాల నిమిత్తం డీఎస్ఎస్ఏఆర్‌ను ప్రయోగిస్తున్నారు.డీఎస్ ఎస్ఏఆర్‌తోపాటు టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ మైక్రో శాటిలైట్ వెలాక్స్ఏఎం, ఎక్స్‌పరిమెంటల్ శాటిలైట్ 'ఆర్కేడ్', 3యూ నానోశాటిలైట్ 'స్కూబ్2', ఐవోటీ కనెక్టివిటీ నానోశాటిలైట్ 'నూలయన్', గలాసియా2, ఓఆర్‌బీ12 స్ట్రైడర్ శాటిలైట్లను కూడా రోదసిలోకి పంపనున్నారు. చంద్రుడిపై పరిశోధనల కోసం ఇస్రో ఇటీవలే చంద్రయాన్3ని విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే.

## నల్లమల ప్రాంతంలో బస్సు, కారు ఢీ

**జయభేరి, నంద్యాల :**

నంద్యాల గిద్దలూరు రోడ్డు మార్గం లోని సర్వ నరసింహ స్వామి ఆలయం సమీపంలో కారు ఏపీఎస్ ఆర్టీసీ బస్సు ఢీ కొన్నాయి. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## డీజీపీ కార్యాలయాన్నిముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులు

**జయభేరి, హైదరాబాద్ :**

లకడికాపుల్ లోని డీజీపీ కార్యాలయాన్ని కానిస్టేబుల్ అభ్యర్థులు సోమవారం ముట్టడించారు. రోడ్డు పై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వారిని పోలీసులు అరెస్టు చేసారు. ఈనేపథ్యంలో ఇరువురికి తోపులాట, వాగ్వివాదం జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. 2022 నోటిఫికేషన్ లో కానిస్టేబుల్ నియామకాల్లో తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 రద్దు చేయాలని డిమాండ్ చేసారు. పాత పద్ధతిలో నియమాలను చేపట్టి... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాలని... జీవో 46 వల్ల తీవ్రముగా నష్టపోతామని అన్నారు

## మెట్రో స్టేషన్ నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

**జయభేరి, హైదరాబాద్ :**

కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కె.పి.హెచ్.బి మెట్రో స్టేషన్ లో గత రాత్రి మొదటి అంతస్తు నుండి దూకి ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తలకి తీవ్రగాయాలవ్వటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన అందోళన..అరెస్టు

**జయభేరి, అమరావతి :**

కృష్ణాయపాలెం లో సీఎం జగన్ శంకుస్థాపన చేసిన వద్ద జనసేన ఆందోళన కు దిగింది. కోర్టు పరిధిలో ఉన్న ఆర్ 5 జోన్ లో ఎలా ఇల్లు నిర్మిస్తారు అంటూ జనసేన నాయకులు నిరసన తెలిపారు. పేద ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న జనసేన నాయకులను అరెస్టు చేసి మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# వొడితల విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి హరీష్ రావు



**జయభేరి, హుజూరాబాద్ :**

హుజూరాబాద్ పట్టణంలో మాజీ ఎంపీ వొడితల రాజేశ్వరరావు విగ్రహావిష్కరణ మహోత్సవానికి హాజరై విగ్రహాన్ని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు సతీష్ కుమార్ ,రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, తెలంగాణ ట్రాన్స్కో జెన్కో సీఎండి ప్రభాకర్ రావు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాజేశ్వర రావు విగ్రహావిష్కరణ నా చేతుల మీదుగా జరగడం ఎంతో అదృష్టం. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్రం ఎందుకు కావాలో తన వ్యాసాల్లో వివరించేవారు. నిజంగా వొడితెల డీఎన్ఏ లోనే తెలంగాణ జీన్స్ ఉంది అని చెప్పక తప్పదు. సర్పంచ్ నుంచి ఢిల్లీ దాకా ఎదిగినా తన హుజురాబాద్ ,సింగాపురంను ఎప్పుడు మరిచిపోలేదు. లీడర్లు, ప్రజాప్రతినిధులు, నక్సలైట్లు అంటే భయపడతారు. కానీ నక్సలైట్లు కూడా రాజేశ్వర్ రావును ఇష్టపడేవారు. ఒక అద్భుతమైన కుటుంబం. ముగ్గురు అన్నదమ్ముల మధ్య ఎంతో ప్రేమ ఆప్యాయత పంచేవారు. ఒక వైపు దయాలిసిస్ నడుస్తుంటే మరో చేతితో తెలంగాణ ఉద్యమం గురించి వ్యాసాలు రాసేవారు.కేసీఆర్ రాజేశ్వర్ రావు మధ్య ఎనలేని అనుబంధం ఉండేది. సింగపూర్ రాజేశ్వర్ రావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ సభ్యుడిగా, కరీం నగర్, వరంగల్ జిల్లాలకే కాకుండా రాష్ట్రానికి వివిధ హోదాల్లో సేవలందించారు.కాంగ్రెస్ లో ఉంటూ తెలంగాణ వాదాన్ని గట్టిగా వినిపించిన వ్యక్తి .తెలంగాణ ఉద్యమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఊపిరిలూదిన వ్యక్తి రాజేశ్వర్ రావు.ఈ ప్రాంతంలోని 40 గ్రామాల్లో 33 యేండ్ల కిందటే శుద్ధ తాగు జలాలు ప్రజలకు అందించేందుకు ఫిల్టర్ బెడ్ నిర్మించిన వ్యక్తి రాజేశ్వర్ రావు. ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఆకాలంలోనే కేజీ టూ పీజీ విద్యాసంస్థలను స్థాపించిన దార్శనికుడు రాజేశ్వర్ రావని కొనియాడారు. 1990లలోనే ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పి ఎంతో మంది సాంకేతిక నిపుణలను సమాజానికి అందించిన మహానుభావుడు రాజేశ్వర్ రావు. రాజేశ్వర్ రావు తెలంగాణకు విద్యనందించడంలోనే కాదు ఉద్యమ వ్యాప్తి లోనూ తన వంతు సహాయ సహకారాలు అందించేవారు. తెలంగాణ ఉద్యమానికి సంబంధించి రాజేశ్వర్ రావు హైద్రాబాద్ నివాసంలో లెక్క లేనన్నీ మీటింగ్ లు జరిగాయి. ఢిల్లీలో తనకున్న పరిచయాలను రాజేశ్వర్ రావు తెలంగాణ భావ వ్యాప్తికి విస్తృతంగా వాడారు. కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ వాదులను సంఘటితం చేసేందుకు చివరిదాకా శ్రమించారని అన్నారు. లక్ష్మి కాంతరావు టీఆర్ఎస్ లో రాజేశ్వర్ రావు కాంగ్రెస్ లో ఉన్నా తెలంగాణ కోసం వారిద్దరూ చేసిన మేలు ఎంతో విలువైనది. బీఆర్ఎస్ కు ఇక్కడ బలమైన పునాదులు ఏర్పరిచింది వొడితల కుటుంబమే అని చెప్పక తప్పదని అన్నారు.

# మహిళలపై జరుగుతున్న దారుణాలు మీకు కనిపించడం లేదా?





**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సబర్వాల్ మరోసారి చర్చనీయాంశంగా మారారు. ఇటీవల వివిధ అంశాలపై సోషల్ మీడియాలో ఆమె తరచు చేస్తున్న పోస్టులు ఇంటర్నెట్ లో చర్చగా మారుతున్నాయి. ఈ క్రమంలో ఇటీవల మణిపూర్ ఘటనపై రియాక్ట్ అయిన స్మితా సబ ర్వాల్‌కు తాజాగా బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. నల్గొండ జిల్లాలో దళిత మహిళపై ఓ సర్పంచ్ రక్తం వచ్చేలా దాడి చేశాడు. ఈ ఘటనకు సంబంధించిన అంశంలో స్మితా సబర్వాల్ స్పందించాలని డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరిగే ఘటనలపై సత్వరమే స్పందిస్తూ ట్వీట్లు పెడతారు. ఇప్పుడు మీరు బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఈ దుర్ఘటనపై కూడా స్పందించాలని కోరుకుంటున్నాం అని ట్వీట్ చేశారు. రఘునందన్ రావుతో పాటు పలువురు నెటిజన్లు సైతం ఈ అంశాంపై స్మితా సబర్వాల్ రియాక్షన్ ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఆమె వ్యవహార తీరు పక్కా రాజకీయ నాయకురాలిగా ఉందని ఇప్పటికే పలువురు నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్న వేళ నల్గొండ ఘటనపై స్మితా ఎందుకు స్పందించడం లేదని విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరిగే ఘటనలపై రియాక్ట్ కావడానికి క్షణం ఆలస్యం చేయని ఈ ఆఫీసర్.. తెలంగాణలో జరుగుతున్న దురాగతాలపై మాత్రం నోరు మెదపడంలేదని సెటైర్లు వేస్తున్నారు. గతంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని ఘటనలపై ఆమె చేసిన పోస్టులను ప్రస్తావిస్తూ.. అత్యున్నత స్థాయిలో ఉన్న మీరు ఇంత సెలెక్టివ్ గా ఆలోచించడం ఏంటి.. పెయిడ్ ప్రమోషన్స్ మాదిరిగా సెలెక్టివ్ అంశాల మీదనే రియాక్ట్ అవుతారా? తెలంగాణలో మహిళలపై జరుగుతున్న దారుణాలు మీకు కనబడటం లేదా? లేక సమయం లేక స్పందించడం లేదా?అంటూ నిల దీస్తున్నారు. మరి తాజా విమర్శలపై స్మితా సబర్వాల్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి మరి.

# వీఆర్ఏలకు 'పే స్కేలు'



**జయభేరి, హైదరాబాద్ :**

తాతల, తండ్రుల కాలం నుంచి తరతరాలుగా గ్రామాల్లో సహాయకులుగా పనిచేస్తున్న వీఆర్ఏలకు 'పే స్కేలు' అమలుపరుస్తూ, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తూ ఆదివారం నాడు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సచివాలయంలో జీవో కాపీని వీఆర్ఏ జేఏసీ నేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యూడల్ వ్యవస్థకు అవశేషంగా, ప్రజాకంటకంగా విఆర్ఏ వ్యవస్థ కొనసాగిందని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అన్నారు. గ్రామాల్లో తరతరాలుగా, అతి తక్కువ జీతంతో రైతుల కల్లాల దగ్గర దానం అడుక్కునే పద్ధతిలో ఎన్నో తరాలుగా వీరంతా పనిచేస్తూ వచ్చారని సీఎం తెలిపారు. మహారాష్ట్రలో కూడా చాలా తక్కువ జీతంతోని విఆర్ఎలు పనిచేస్తున్నారని మహారాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. విఆర్ఎల క్రమబద్ధీకరణను వీరంతా అభినందిస్తున్నారని సీఎం అన్నారు. ఈ సందర్భంగా కొత్త ఉద్యోగాలు చేపట్టనున్న విఆర్ఎలందరికీ సీఎం శుభాభినందనలు తెలిపారు. 10వ తరగతి అర్హత కలిగిన వారు 10,317 మంది నీటిపారుదల, మిషన్ భగీరథ విభాగాల్లో పనిచేస్తారని, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన 2,761 మంది రికార్డు అసిస్టెంట్ హోదాతో, డిగ్రీ ఆపై విద్యార్హత కలిగిన 3,680 మంది జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తారని సీఎం స్పష్టం చేశారు. ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ఈ పోస్టులకు అనుమతి ఇచ్చిందని తెలిపారు. మరో కేటగిరీలో 3,797 మంది 61 సంవత్సరాలు దాటిన వారికి, వారు ఇంత కాలం సమాజానికి చేసిన సేవకు గాను, మానవీయ కోణంలో ఆలోచించి, వారు కొనసాగుతున్న క్వాలిఫికేషన్ తోనే వారి పిల్లలకు ఉద్యోగాలిస్తామని సీఎం స్పష్టం చేశారు. విఆర్ఎల జెఎసి ఎంత తొందరగా లిస్ట్ ఇస్తే అంత తొందరగా వారికి ఆర్డర్ లిస్తామని, ఈ ఆర్డర్ లోనే ఆ విషయాలను పొందుపరిచినట్లు సీఎం తెలిపారు. "వారు వారి పిల్లలను తీసుకొని వస్తే వారి విద్యార్హతలను బట్టి ప్రభుత్వం తదుపరి చర్యలు చేపడుతుంది. విఆర్ఎలు ఇక నుంచి పే స్కేల్ ఉద్యోగులు" అని సీఎం స్పష్టం చేశారు. మీరందరూ ఆయా డిపార్ట్ మెంట్లలో మంచి పేరు తెచ్చుకోవాలని, ఇంకా చదివి ప్రమోషన్లు కూడా తెచ్చుకోవాలని కోరుతున్నానని సీఎం వారికి సూచించారు. మంత్రి KTR ఈ ప్రక్రియ తొందరగా పూర్తయ్యేలా, మీ దగ్గరకు చేరేలా చొరవ తీసుకున్నందున కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఉత్తర్వులిస్తే బాగుంటుందని సూచించి, TelanganaCS శ్రీమతి శాంతి కుమారి, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు వచ్చేవిధంగా కృషి చేశారని సీఎం తెలిపారు. ఈ ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా జీవోను రూపొందించినందుకు వారికి సీఎం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## హత్యకేసులో నిందితుడి అరెస్టు

**జయభేరి, మదనపల్లె :**

తనతో అక్రమ సంబంధం ఉన్న మహిళను లోబరుచుకున్నాడనే అక్కసుతోనే రెడ్డప్ప రెడ్డి పిటియం మండలానికి చెందిన మధుకర్ రెడ్డిని హత్య చేశాడని అన్నమయ్య జిల్లా మదనపల్లె డిఎస్పీ కేశప్ప తెలిపారు. 'సోమవారం నాడు మదనపల్లె డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశంలో ములకలచెరువు సీఐ సాదిక్ ఆలీ, పిటియం ఎస్ఐ రవీంద్ర ఉన్నారు. విలేకరుల సమావేశంలో నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పిటియం మండలం నవాబుకోట గ్రామానికి చెందిన సుబ్బమ్మతో అదే గ్రామానికి చెందిన రెడ్డప్ప రెడ్డికి 13 సంవత్సరాలుగా అక్రమ సంబంధం ఉందన్నారు. సదరు సుబ్బమ్మతో మృతుడు మధుకర్ రెడ్డి కొంత కాలంగా అక్రమ సంబంధం పెట్టుకున్నాడని నిందితుడు గ్రామంలో పలువురికి చెప్పి బాధపడ్డాడని తమ విచారణలో తేలిందన్నారు. ఇది మనసులో పెట్టుకుని ఇది వరకే అదే గ్రామానికి చెందిన అంజిరెడ్డి సహాయంతో మధుకర్ రెడ్డిని హత్య చేసేందుకు ప్రయత్నించగా విఫలమైందని తెలిపారు. ఈ నెల 16వ తేదీ రాత్రి అతని పొలంలోని గుడిసెలో మద్యం మత్తులో నిద్రిస్తుండగా రెడ్డప్ప రెడ్డి కత్తితో అతని గొంతు కోసి హత్య చేశాడని తమ విచారణలో తేలిందని వివరించారు. నిందితుడిని రిమాండుకు పంపినట్లు డిఎస్పీ చెప్పారు.

## జూదరులకు కౌన్సిలింగ్

**జయభేరి, మదనపల్లె :**

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ సమాజాన్ని పెడద్రోవ పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ కేశప్ప తెలిపారు. సోమవారం నేడు మదనపల్లె డిఎస్పీ కార్యాలయంలో జూదరులకు డిఎస్పీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ నందు సివిల్ STF ఏర్పాటు చేసి ఖచ్చితమైన సమాచారంతో సబ్ డివిజనల్ పరిధిలోని అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి దాడులు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా శనివారం తమకు రాబడిన నమ్మకమైన సమాచారం మేరకు రామసముద్రం మండలం యలవనెల్లూరు పంచాయతీ దాసార్లపల్లి గ్రామం వద్ద కర్ణాటక సరిహద్దులో మల్లికార్జున రెడ్డి, నాగరాజాలు ఆర్గనైజ్డ్ గాంబ్లింగ్ నిర్వహిస్తుండగా రూరల్ సీఐ శివాంజినేయులు, రామసముద్రం ఎస్ఐ చంద్రశేఖర్, సబ్ డివిజనల్ స్పెషల్ పార్టీ బృందం సదరు ప్రాంతంలో దాడులు నిర్వహించి 11 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి 47,150 నగదు, 17 ద్విచక్ర వాహనాలు, 12 మొబైల్ ఫోన్లు, ఐదు బంగారు వుంగరాలు, మూడు వెండి చైన్లు, రెండు వెండి కడియాలు, ఒక వెండి ఉంగరం, ఒక వాచ్ స్వాధీనం చేసుకొని గాంబ్లింగ్ యాక్ట్ చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## కలెక్టరేట్ లో ఉద్రిక్తత

**జయభేరి, మచిలీపట్నం :**

కృష్ణా జిల్లా కలెక్టరేట్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగతనం చేయడాన్ని నిరసిస్తూ ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల వద్ద నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్ సర్పంచ్ లతో కలిసి కృష్ణాజిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేశారు. పంచాయతీ నిధులను తిరిగి చెల్లించాలంటూ జిల్లా కలెక్టర్ ఎదుట బైఠాయించి నిరసన తెలియజేశారు. తమ సమస్యలపై కలెక్టర్ తో సర్పంచ్ లు వాదనకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రంగ ప్రవేశం చేసిన పోలీసులు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ తో పాటు పలువురు సర్పంచ్ లను అక్కడి నుండి పంపించేశారు. సర్పంచ్ ల పట్ల కలెక్టర్ అనుసరించిన వైఖరిని వైవీబీ రాజేంద్ర ప్రసాద్ తీవ్రంగా ఖండించారు.



## చెట్లను నాటుతూ పర్యావరణాన్ని కాపాడండి

**జయభేరి, నంద్యాల :**

పచ్చని చెట్టు ప్రగతికి మెట్లు కాలుష్యాన్ని నివారిద్దాం మనల్ని మన చుట్టూ ఉన్నవారిని కాపాడుకుందాం అనే నినాదంతో నంద్యాల రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ 100 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైల్వేపోలీసు సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు అనంతరం రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ఇన్స్టిట్యూట్ ఆర్ పి ఎఫ్ బ్యారక్ లో వంద మొక్కలను నాటడం సంతోషంగా ఉందని మొక్కలను నాటడమే కాదు వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అనంతరం భూమాతకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోఏఎస్ఐ జి.జయరాములు, ఏఎస్ఐ డి.జనార్దన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఎం ఎస్ సి బోస్, హెడ్ కానిస్టేబుల్ ఎం దాశరథి, కానిస్టేబుల్ పిఎన్ రాజు, డబ్ల్యూసి అనఖా ఎస్ బి తదితర సిబ్బంది మరియు హెచ్ఐ/ఎన్‌డిఎల్ శ్రీ బి రంగస్వామి వారి సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై అధికారులు స్పందించాలి

**జయభేరి, విశాఖపట్నం :**

విశాఖ గంగవరం పోర్టు కార్మికుల సమస్యలపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశా రు.ఈ మేరకూ విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అధి కారుల తీరుకు నిరసనగా ఆందోళన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనాలు అమలు చెయ్యా లని డిమాండ్ చేస్తూ గత కొద్ది రోజులుగా ధర్నాలు చేస్తున్నా నేటికీ స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.

## బీసీలకు సాయం చేయని సర్కార్

**జయభేరి, హైదరాబాద్ :**

బీసీలకు ఆర్థిక సాయం చేయని ప్రభుత్వం తెలంగాణ లోనే ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాటలు చెప్పి మభ్య పెట్టడంలో కేసీఆర్ ని మించిన వాడు లేరని కీలక వ్యాఖ్యలు చేశారు. దళితులకు భూమి ఇస్తా అని మానేశారని మండిపడ్డారు. దళిత బంధు అందరికి ఇస్తా అన్నారు.. కోత పెటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 24 లో 17700 కోట్లు దళిత బంధు కోసం బడ్జెట్ లో పెట్టారని తెలిపారు. ఇప్పటి వరకు కనీసం నిబంధనలు కూడా ఫ్రేమ్ చేయలేదని అన్నారు. రెండు ఆర్థిక సంవత్సరాలలో నిధులు కేటాయించి విడుదల వాయిదా వేసి మోసం చేస్తున్నారు కేసీఆర్ అని ఆరోపణలు గుప్పించారు. బీసీ లకు ఆర్థిక సాయం చేయని ప్రభుత్వం తెలంగాణ లోనే ఉందని అన్నారు. నిరుద్యోగ బీసీ యువత ఒక్కడికి కూడా సాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బంధు ఇస్తా అన్నారు? ఇప్పుడేమో కొన్ని కులాల వారికే లక్ష సాయం చేస్త అంటున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి.. మాటలు చెప్పి మభ్య పెడుతున్నారు కేసీఆర్ అని ఆరోపణలు చేశారు. కొత్తగా మైనార్టీ బంధు అని... కొత్త జీవో తెచ్చారని అన్నారు. ఇది ఇంకా ఆశ్చర్యకరమైన విషయమని అన్నారు. కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన రాజకీయంగా ఇంకా వృద్ధిలోకి రావాలని కోరుకుంటా అన్నారు. ఇప్పటి వరకు దళిత బంధు... బీసీ బంధు.. ఎంత మందికి ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. కేసీఆర్.. మోడీ హాట్ లైన్ లోనే ఉన్నారని తెలిపారు. బయటకు మాత్రం... సహకరించడం లేదంటారని అన్నారు. మోడీ..కేసీఆర్ ఇద్దరు అల్లుకుని తిరిగినప్పుడు ఎందుకు కాళేశ్వరంకి జాతీయ హోదా తేలేదు? అని ప్రశ్నించారు. సహకరించకపోతే ఎందుకు అల్లుకుని ఉన్నావు మోడీతో అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## మన పని మనం చేసుకోవాలి

**జయభేరి, మెదక్ :**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణం లో మాజీ రాజ్యసభ సభ్యుడు వొడితేల రాజేశ్వర్ రావు విగ్రహాన్ని ఆర్థిక , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు. అనంతం హరీష్ రావు మాట్లాడుతూ.. రాజేశ్వర్ రావు విగ్రహం ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 2001 తరువాత నాకు రాజేశ్వర్ రావుతో సాన్నిహిత్యం పెరిగిందని అన్నారు. రాజేశ్వర్ రావు బ్రతికి ఉంటే ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిని చూసి సంతోషపడేవారని తెలిపారు. రాజేశ్వర్ రావు వ్రాసే సాహిత్యాలు,వ్యాసాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి చాలా దోహదపడ్డాయని అన్నారు. గల్లీ నుండి ఢిల్లీ దాకా ఎదిగిన వ్యక్తి రాజేశ్వర్ రావు, ఉరి పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న మహనీయుడు అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కృషి చేసిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని తెలిపారు. ఆ రోజుల్లో నక్సలైట్లు అంటే భయపడేవారు రాజకీయ నాయకులు కానీ నక్సలైట్లు కూడా ఇష్టపడే వ్యక్తి రాజేశ్వర్ రావు అని అన్నారు. ఆ కుటుంబం నుండి నేను కూడా చాలా నేర్చుకున్నానని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా ఎంత ఎదిగిన తన స్వగ్రామం మాత్రం మర్చిపోనీ వ్యక్తి రాజేశ్వర్ రావు అని మంత్రి హరీష్ రావు అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మంత్రి హరీశ్ రావు అన్నారు. చెత్త వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నడక, చెత్త సేకరణ ద్వారా ఆరోగ్యంతో స్వచ్ఛ్ టౌన్ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఇందులో భాగంగా 'మా చెత్త మనదే' అంటూ సిద్దిపేటలో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 18వ వార్డులో నడుచుకుంటూ వెళ్తూ మురికి కాల్వలో పేరుకుపోయిన పేపర్లు, కవర్లను స్వయంగా తొలగించారు. చెత్తాచెదారం పేరుకుపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని అంటున్నారు. ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిన్న ఉదయం 10 గంటలకు 10 నిమిషాల పాటు దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా కోకాపేటలోని తన నివాసం పరిసరాలను శుభ్రం చేసిన సంగతి తెలిసిందే. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం సాధ్యమని మంత్రి హరీశ్ రావు అన్నారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా లేకున్నా నీరు చేరి దోమలు వ్యాపించే అవకాశం ఉందన్నారు. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు దూరంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ దోమల నివారణకు కృషి చేయాలన్నారు.

## బీజేపీ మహాధర్నాకు హైకోర్టు అనుమతి

**జయభేరి, హైదరాబాద్ :**

బీజేపీ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంగళవారం ధర్నా చౌక్ లో ధర్నా చేసుకోవచ్చని న్యాయస్థానం తీర్పునిచ్చింది. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం లో ప్రభుత్వం వైఫల్యం పై మహాధర్నా చేయనుంది బీజేపీ. అయితే.. ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించారు తెలంగాణ బీజేపీ శ్రేణులు. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం షరతులతో కూడిన అనుమతులు జారీ చేసింది. అయితే.. ధర్నాకు అనుమతి ఇస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్న ప్రభుత్వ తరుపు న్యాయ వాది హైకోర్టు ముందు వాదనలు వినిపించారు. దీంతో.. కేంద్రం ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ధర్నా చేసినప్పుడు శాంతి భద్రతల విఘాతం కలగలేదా ? అని ప్రశ్నించింది న్యాయస్థానం. రాష్ట్ర ప్రభుత్వం ధర్నా చేసినప్పుడు లా అండ్ ఆర్డర్ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించిన న్యాయస్థానం... 5వేల మందికి మీరు భద్రత కల్పించలేక పోతే ఎలా అని ప్రశ్నించింది. దీంతో.. రేపటి బీజేపీ మహాధర్నాకు 500 మంది మాత్రమే ధర్నా లో పాల్గొనాలని, ఎలాంటి ర్యాలీ లు చెప్పటవద్దని సూచించింది హైకోర్టు. పోలీసులు అనుమతి నిరాకరించడంపై హై కోర్ట్ అభ్యంతరం వ్యక్తం చేసింది. వేరే కారణాల చూపుతూ ఎందుకు ధర్నా కు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించింది హైకోర్టు.. 1000 మంది వస్తారని, ఫ్లై ఓవర్ పనులు జరుగుతున్న కారణంగా అనుమతి నిరాకరించినట్లు ప్రభుత్వం తరుపు న్యాయవాది వెల్లడించారు.1000 మందికే భద్రత ఇవ్వలేకుంటే 1 కోటి మందిని ఎలా కాపాడుతారని హైకోర్టు వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్ర ప్రభుత్వం పై ధర్నాలు చేసిన సందర్భాలు ఉన్నాయని, అలాంటప్పుడు ఎలాంటి అభ్యంతరాలు చెప్పరని, ప్రతిపక్షాలు ధర్నా చేసేటప్పుడు మాత్రమే అన్ని అభ్యంతరాలు పెడుతున్నారని, ఒక కేబినెట్ మినిస్టర్ ధర్నాకు పిలుపునిచ్చినప్పుడు పోలీసులు అనుమతి నిరాకరిస్తే ఎలా అని హైకోర్టు వ్యాఖ్యానించింది.

# ఆ హామీల సంగతేంటీ



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాకముందు ఇచ్చిన హామీలు కేసీఆర్ ఎందుకు నెరవేరుస్తలేరని ప్రశ్నించారు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014లో అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వం అబ్బురపడే రీతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని కేసీఆర్ చెప్పారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధ్యం కాదు...వారికి డబ్బులిస్తే వారే ఇండ్లు కట్టుకుంటారని ఆనాడే చెప్పాము...కానీ కేసీఆర్ మామాట వినలేదని ఆయన వ్యాఖ్యానించారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కళ్ళు నెత్తికెక్కాయని, నేటి ధర్నా రాజకీయ కార్యక్రమం కాదు... పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సభ అని ఆయన మండిపడ్డారు.బాట సింగారం లో కట్టిన ఇండ్ల గోడలు పెచ్చులూరి పోయాయి...కానీ అర్హులకు అందలేదని, మేము సందర్శిద్దామని వెళ్తుంటే కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, నన్ను పోలీసులతో అరెస్ట్ చేయించారని ఆయన ధ్వజమెత్తారు. 2023 తర్వాత మీ ప్రభుత్వం ఖతమే... మళ్ళీ కేసీఆర్ కు ఓటు వేయమని పేద ప్రజలు చర్చించుకుంటున్నారని, ఒక్కో ఇంటి నిర్మాణానికి హుడ్కో ద్వారా 2 లక్షల రూపాయల కేంద్ర ప్రభుత్వ డబ్బులు తీసుకున్నావ్ కేసీఆర్ నీ అబ్బ జాగీరా ...డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి చూపియ్యి అని ఆయన అన్నారు. ధనిక రాష్ట్రం అయితే ఇండ్లు ఎందుకు నిర్మిస్తలేరు.. హుజురాబాద్ ఎన్నికల్లో పాత్రికేయులకు ఇస్తానన్న ఇండ్లు ఏమయ్యాయి...? కూలి చేసుకున్న పైసలు బార్ షాపులకు వెళ్తున్నాయి. బీజేపీ ప్రభుత్వం వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తాం. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్ ఇస్తాము. అర్హులైన పేద రైతులకే రైతు బంధు,రైతు భీమా ఇస్తాం' అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు హైదరాబాద్ లోని జలవిహార్‌లో ఈటల రాజేందర్ మాట్లాడారు. రేపటి తెలంగాణ ఆకాంక్షల వేదిక అధ్యక్షతన జరిగిన మేధావుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారని అన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి పేదలకు ఉన్నత విద్య దూరం చేశారని విమర్శించారు. 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ పేరుతో దాదాపుగా 8 వేల స్కూళ్లను మూసివేశారని అన్నారు. పీహెచ్‌డీ చేసినవారు రూ.5 వేలకు పని చేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితులను చూస్తే రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.దళిత బంధు, బీసీలకు లక్ష రూపాయల సహాయం అనేది ఓట్ల కోసమేనని విమర్శించారు. కేసీఆర్‌కు అధికారంపై ఉన్న ప్రేమ, ప్రజల మీద లేదని అన్నారు. పుట్టిన పిల్లలపై రూ.1.25 లక్షల అప్పు చేశారని అన్నారు. వచ్చే నెల 6న అన్ని వర్గాల సమస్యలను పుస్తకం రూపంలో విడుదల చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డీజీపీ కృష్ణ ప్రసాద్, జస్టిస్ నరసింహా రెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారులు రత్నప్రభ, తేజావత్ రామచంద్రుడు, మాజీ ఐపీఎస్ అధికారులు అరవింద్ రావు, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ప్రతినిధి పేరాల శేఖర్‌రావు, తుర్క నరసింహ, అశ్వత్థామ రెడ్డి, విఠల్, ప్రొఫెసర్ గాలి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ పై చర్చకు రెడీ

**జయభేరి, న్యూఢిల్లీ :**



మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు, హింసాకాండపై సోమవారం పార్లమెంట్ ఉభయ సభల్లో పెద్ద దుమారమే రేగింది. దీంతో ఈ విషయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. మణిపూర్ సమస్య గురించి సభల్లో చర్చించడానికి తాము రెడీగా ఉన్నామని అమిత్ షా లోక్ సభలో వెల్లడించారు. ఈ అంశంపై చర్చకు సహకరించాలని ప్రతిపక్షాలను అభ్యర్థిస్తున్నానని అమిత్ షా అన్నారు. ఈ సున్నితమైన అంశం గురించి దేశ ప్రజలకు నిజం తెలియడం చాలా ముఖ్యమని అన్నారు. మొత్తానికి సభ్యుల నినాదాలు, గందరగోళం మధ్య లోక్ సభ మంగళవారం ఉదయం 11 గంటలకు వాయిదా పడింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా సోమవారం రాజ్యసభ, లోక్‌సభ రెండింటిలోనూ ప్రతిపక్ష సభ్యులు మణిపూర్‌పై ప్రధాని మోదీ ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ప్రతిపక్షాల నిరసన సమయంలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌ను వర్షాకాల సమావేశాలు ముగిసే దాకా రాజ్యసభ ఛైర్మన్ సస్పెండ్ చేశారు. అంతకుముందు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో మాట్లాడుతూ పార్లమెంటులో చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ విషయంపై రాజ్యసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. తాము కూడా చర్చకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ విషయంలో ప్రధాని తన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. 140 కోట్ల మందికి చెందిన ప్రతినిధులు సభ లోపల కూర్చుంటే ముందు ప్రధాని స్టేట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మే 3న మణిపూర్‌లో రిజర్వేషన్ డిమాండ్‌పై కుకీ, మైతేయి వర్గాల మధ్య కుల హింస చెలరేగిన సంగతి చెలరేగిన సంగతి తెలిసిందే. ఇందులో ఇప్పటి వరకు 160 మందికి పైగా మరణించారు. గత వారం మణిపూర్‌కు చెందిన మహిళల నగ్న ఊరేగింపు వీడియో వైరల్‌గా మారింది. ఆ తర్వాత దేశమంతా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.మే 3న మణిపూర్‌లో రిజర్వేషన్ డిమాండ్‌పై కుకీ, మైతేయి వర్గాల మధ్య కుల హింస చెలరేగిన సంగతి చెలరేగిన సంగతి తెలిసిందే. ఇందులో ఇప్పటి వరకు 160 మందికి పైగా మరణించారు. గత వారం మణిపూర్‌కు చెందిన మహిళల నగ్న ఊరేగింపు వీడియో వైరల్‌గా మారింది. ఆ తర్వాత దేశమంతా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ సోమవారం ఉదయం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. తెలంగాణలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బండి సంజయ్ కుమార్ కేంద్ర హోం మంత్రితో మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఢిల్లీలో కేంద్ర హోంమంత్రిని కలిసిన అనంతరం బీజేపీ ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో పార్టీ విజయం సాధించేందుకు మంచి పని చేయాలని అమిత్ షా అన్నారు. తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ కసరత్తు చేస్తున్న సంగతి తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి మంచి ఫలితాలు వచ్చేలా బీజేపీ వ్యూహం రచిస్తూ ఉంది.

# పేదలు మాకు ముఖ్యం

**జయభేరి, విజయవాడ :**

ఉండేందుకు ఇళ్లు లేని ప్రజలకు స్థలాలు ఇస్తామని, ఇళ్లు కట్టిస్తామని ముందుకెళ్తుంటే అడుగడుగునా అడ్డు తగిలిన ప్రబుద్ధులు కొంతమంది ఉన్నారంటూ ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు, దత్త పుత్రుడు పవన్ కల్యాణ్, టీవీ5, ఈనాడు, ఆంధ్రజ్యోతి.. ఇలా అంతా కలిసి పేదలకు ఇళ్లు రాకుండా చాలానే కష్టపడ్డారని ఆరోపించారు. ఇంతటి దౌర్భాగ్య స్థితి ఒక్క ఆంధ్రరాష్ట్రంలో తప్ప మరెక్కడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు కృష్ణాయపాలెంలో ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పట్టాలు అందించారు. అలాగే మోడల్ హౌస్‌లను పరిశీలించారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి పైలాన్ ను ఆవిష్కరించారు. అనంతరం వెంకటపాలెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. ఈరోజు రాష్ట్ర చరిత్రలోనే ప్రత్యేకంగా నిలిచిపోయే రోజు అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పేదలందరికీ ఈరోజు చాలా ప్రత్యేకమైనదని చెప్పుకొచ్చారు. ఇది శత్రువులపై పేదలు సాధించిన విజయం అంటూ వ్యాఖ్యానించారు. గతంలో చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేశారని ఏపీ సీఎం జగన్ గుర్తు చేశారు. హామీలు నెరవేర్చకపోయినా పర్లేదు కానీ.. అతను చేయని పనులను వైసీపీ ప్రభుత్వం చేస్తుంటే అడ్డు తగులుతున్నారని ఫైర్ అయ్యారు. పేదలకు ఇళ్లు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు దాకా వెళ్లి మరీ ప్రయత్నించారని అన్నారు. ఇలాంటి పరిస్థితి మరెక్కడా రాకూడదని చెప్పారు. పేదల వ్యతిరేకులంతా కలిసి మొత్తం 18 కేసులు వేశారని.. పేద ప్రజల కోసం తాము మూడేళ్లు పోరాటం చేసి ఈ ఇళ్లు నిర్మించబోతున్నట్లు తెలిపారు. పేద ప్రజల కోసం ఏం చేస్తున్నా సపోర్ట్ చేయకుండా అడ్డు పుల్లలు వేసే వాళ్లు మీకు అవసరమా అంటూ సీఎం జగన్ ప్రజలను ప్రశ్నించారు. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీషు మీడియం తీసుకొస్తే కూడా వద్దని వారించారని గుర్తు చేశారు. అలాంటి వాళ్లంతా తమ పిల్లల్ని మాత్రం ప్రైవేటు బడుల్లో ఇంగ్లీషు మీడియంలోనే చదివించుకుంటారని అన్నారు. చంద్రబాబుకు పేదలు బాగుపడుతుంటే చూడడం అస్సలే ఇష్టం ఉండదంటూ తీవ్ర విమర్శలు చేశారు.పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తే రాజధాని అభివృద్ధి చెందదని చెప్పిన వాళ్లు కూడా చాలా మందే ఉన్నారని అన్నారు. రాజధానిలో పేదలు ఉండకూడదనే ఉద్దేశంతోనే ఇలాంటి కామెంట్లు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాకే పేద ప్రజల స్థితిగతులు మారుతున్నాయని.. ముఖ్యంగా మహిళా సాధికారతకు చాలా ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అక్కచెల్లమ్మల పేరిటే ఇళ్ల స్థలాలు అందజేస్తున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.70 లక్షల ఖర్చు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. 793 ఇళ్ల నిర్మాణం కోసం రూ.1,370 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. అన్ని సౌకర్యాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. నాలుగేళ్లుగా ఎంతో మంచి చేశామన్నారు. మొత్తం రూ.1829.57 కోట్ల వ్యయంతో 50 వేల మందికి పైగా పేదలకు స్థిర నివాసాలు ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకోసం 1,402.58 ఎకరాల్లో 50,793 మంది పేదలకు ఉచితంగా ఇళ్ల పంపిణీ చేసేందుకు ఏపీ సర్కారు సిద్ధమైంది.

**25 కిలోమీటర్ల కోసం హెలికాప్టరా**

తాడేపల్లి నుంచి రానుపోనూ కేవలం 25 కిలోమీటర్లు ఉన్న ఈ దూరాన్ని రీచ్ అయ్యేందుకు సీఎం హెలికాప్టర్‌లో వచ్చారని కొందరు నెట్టింట ప్రచారం చేస్తున్నారు. ఇదే కాకుండా ఈ ప్రోగ్రాంకు ఏకంగా 9 కోట్లు ఖర్చు చేశారని కూడా నెటిజన్లు విమర్శిస్తున్నారు. అయితే ఇందులో ఎంత నిజముందో.. ప్రభుత్వ అధికారులే.. దీనికి సమాధానం చెప్పారు.ఉదయం సీఎం రాజధాని ఇళ్ళ నిర్మాణ కార్యక్రమానికి దాదాపు 47,500 మంది లబ్దిదారులతో కలిసి వచ్చారు. వాళ్ల కోసం 800 బస్‌లు ఏర్పాటు చేశారు. వెంకటపాలెం, కృష్ణాయపాలెం రెండు చోట్లా సీఎం ప్రోగ్రామ్ ఉంది. ఆ రెండు ఊర్లకు సంబంధించిన రోడ్లపై సీఎం కాన్వాయ్ వచ్చి ఉంటే.. ఈ 800 బస్‌లను ఆపేయాల్సి వస్తుంది. వాళ్లందరిని ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే సీఎం హెలికాప్టర్‌లో వచ్చారని సీఎంఓ అధికారులు అంటున్నారు. రాజధాని ప్రాంతంలో గత ప్రభుత్వం కనీసం రోడ్లు కూడా వేయలేకపోయారని అంటున్నారు వైసీపీ నేతలు. ఇక సీఎం ప్రోగ్రామ్‌కు దాదాపు 50 వేల మంది ప్రజలు వచ్చారు. వాళ్లకు స్నాక్స్, ఫుడ్ పాకెట్స్, వాటర్ ప్యాకెట్స్.. అలాగే సీఎం కోసం ఏర్పాటు చేసిన వేదిక.. బస్‌లకు అయిన ఖర్చు మొత్తం కలిపి రూ. 4 నుంచి 5 కోట్లు అయి ఉండొచ్చునని అధికారులు అంటున్నారు. అయితే గత ప్రభుత్వంలో కూడా ఇలాంటి అనేక కార్యక్రమాలకు ఇంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టారని వైసీపీ నేతలు దుయ్యబట్టారు.




## ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌పై .. రాజ్యసభ సస్పెన్షన్ వేటు

**జయభేరి, న్యూఢిల్లీ :**

ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌పై .. రాజ్యసభ వేటు వేసింది. వర్షాకాల సమావేశాలు పూర్తి అయ్యేవరకు ఆయనపై సస్పెన్షన్ విధించింది. ఇవాళ సభ ప్రారంభమైన తర్వాత ఎంపీ సంజయ్ సింగ్ .. వెల్‌లోకి దూసుకువెళ్లి రభస సృష్టించారు. మణిపూర్ అంశంపై చర్చించాలని పట్టుపట్టారు. చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ ఆదేశించినా.. ఎంపీ సంజయ్ వెనక్కి వెళ్లలేదు. దీంతో చైర్మెన్ ఆగ్రహానికి గురయ్యారు. సంజయ్‌ను సస్పెండ్ చేస్తూ హౌజ్ లీడర్ పీయూష్ గోయల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. చైర్మెన్ జగదీప్ ఆ తీర్మానానికి ఓకే చెప్పేశారు.రాజ్యసభలో ప్రశ్నోత్తరాలు జరుగుతున్న సమయంలో.. ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ సమాధానం ఇచ్చారు. అయితే ఆ సమయంలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ వెల్‌లోకి దూసుకువెళ్లి నినాదాలు చేశారు. దీంతో చైర్మెన్ జగదీన్ సీరియస్ అయ్యారు. అయినా ఆప్ ఎంపీ వినిపించుకోలేదు. దీంతో ఆయన్ను ఈ సెషన్‌కు సస్పెండ్ చేశారు.

## థ్రిల్ సిటీలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జయభేరి, హైదరాబాద్ :**

థ్రిల్ సిటీలోయువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ లు ప్రభాకర్ రావు,, ఎగ్గె మల్లేశం, కార్పొరేషన్ చైర్మన్ లు గజ్జెల నగేష్, కోలేటి దామోదర్ గుప్తా, అనిల్ కుమార్ కూర్మాచలం, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సెల్ఫీ తీసుకుంటూ జలపాతంలోకి జారిపడ్డ యువకుడు

**జయభేరి, ఔరంగాబాద్ :**

మహారాష్ట్రలోని అజంతా గుహల వద్ద సెల్ఫీ కోసం పోజులిస్తూ ఓ యువకుడు జలపాతంలో జారిపడ్డాడు. సోయగావ్కు చెందిన గోపాల్ తన స్నేహితులతో కలిసి అజంతా గుహలకు వెళ్లాడు. జలపాతం వద్ద సెల్ఫీ తీసుకుంటుండగా బ్యాలెన్స్ తప్పి 2,000 అడుగుల లోతైన గొయ్యిలో పడిపోయాడు. వెంటనే అతని స్నేహితులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఈత రావడంతో అతడు ఓ రాయిని పట్టుకుని ఉండగా.. పోలీసులు, అధికారులు కలిసి అతడిని కాపాడారు.

## సర్పంచుల కలక్టరేట్ ముట్టడి

**జయభేరి, అనకాపల్లి :**

గత రెండున్నర సంవత్సరాలుగా గ్రామలు అభివృద్ధికి నోచుకోలేదని తక్షణం తమ 15 డిమాండ్లు పరిష్కరించాలంటూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఉమ్మడి జిల్లాల సర్పంచులు ముట్టడించారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్ కార్యాలయానికి స్వీయనిర్బంధన తో ఖైదీ చేయబడ్డ వాహనంలో వినూత్నంగా సర్పంచులు త్వరలో వచ్చి నిరసన తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు కేటాయిస్తున్న నిధులను ప్రభుత్వం దొంగలిస్తుందని సర్పంచులు ఆరోపించారు రాజ్యాంగబద్ధంగా తమ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ కార్యాలయంలోకి సర్పంచ్లు దూసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకోవడంతో కలెక్టర్ కార్యాలయం ముందు సర్పంచులు బైఠాయించారు.

## ఎంపి కోమటిరెడ్డిపై మండిపడ్డ డీసీసీ ఛీఫ్

**జయభేరి, యాదాద్రి :**

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై.. జిల్లా డిసిసి అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ ఫైర్ అయ్యారు. అసెంబ్లీ సెగ్మెంట్లలో గ్రూపులు ప్రోత్సహిస్తూ పార్టీని బలహీనపర్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఆదివారం నాడు బీబీనగర్ లో కొంతమంది కోమటిరెడ్డి వర్గం నేతలు రహస్య సమావేశం నిర్వహించడాన్ని అయన తప్పు పట్టారు. ఎంపి కోమటిరెడ్డి వైఖరిని నిరశిస్తూ సోమవారం నాడు భువనగిరి లో కుంభం రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.



## మడ్డువలస లో ఏనుగుల హల్ చల్

**జయభేరి, శ్రీకాకుళం :**

శ్రీకాకుళం నుండి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న మడ్డువలస రిజర్వాయర్ లు పరిసర ప్రాంతాల్లో ఏనుగులు సంచరిస్తున్నాయి. దాంతోచుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించకపోవడంతో స్థానిక ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తునవారు. గతంలో ఇల్లు, పొలాలు, ఏనుగులు ధ్వంసం చేశాయి. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..


## భార్య లేదని భర్త ఆత్మహత్యాయత్నం

**జయభేరి, మైలవరం :**

భార్య గొడవపడి పుట్టింటికి వెళ్ళిందనే మన:స్థాపంతో భర్త మంచినీటి బావిలో దూకాడు. విజయవాడ రోడ్లోని చలం బావిలో దూకి అంకరాజు (24) ఆత్మహత్యా యత్నం చేసాడు. అంకరాజుకి ఈత రావడంతో ప్రాణం దక్కాయి. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని తాడు వేసి అంకరాజు ని బయటకు లాగారు. తరువాత అంకరాజుపై గరం గరం చివాట్లు పెట్టారు.

ప్రభాత జయభేరి jayabheridaily.com

# మణిపూర్‌లో హింసాకాండపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధం



**జయభేరి, న్యూఢిల్లీ :**

మణిపూర్ అంశంపై పార్లమెంటు సభాకార్యక్రమాలు మూడవ పనిదినమైన సోమవారంనాడు కూడా ఎలాంటి సభాకార్యక్రమాలు లేకుండా వాయిదా పడింది. ఇటు అధికార పక్షం, అటు విపక్షం పట్టువిడుపులు లేని ధోరణి ప్రదర్శిస్తుండటంతో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. చర్చ సజావుగా జరిగేలా సహకరించాలని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. ''మణిపూర్ అంశంపై చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. విపక్షాలు చర్చకు ఎందుకు సుముఖంగా లేరో అర్థం కావడం లేదు. ముందు సభలో చర్చను జరగనీయండి. అత్యంత సున్నితమైన ఈ అంశంలో వాస్తవం ఏమిటనేది దేశ ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది'' అని అమిత్‌షా అన్నారు. మణిపూర్‌లో హింసాకాండపై పార్లమెంటులో ప్రతిష్ఠంభనపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలుసుకున్న అనంతరం అమిత్‌షా ఈ ప్రకటన చేయడం విశేషం.దీనికి ముందు, మణిపూర్ ఉదంతంపై ఉభయ సభలు అట్టుడికాయి. పూర్తిస్థాయి చర్చ జరగాల్సిందేనని, సభలో మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్, ఆర్జేడీ, ఎంఐఎం, వామపక్షాలు, బీఆర్ఎస్ తదితర ప్రతిపక్షాలు గళమెత్తాయి. ప్రధాని సమక్షంలోనే చర్చ జరగాలని డిమాండ్ చేశాయి. మణిపూర్‌పై చర్చించాలని వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టాయి. సభ్యులు ఇచ్చిన నోటీసులపై స్వల్పకాలిక చర్చకు అటు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్ అంగీకరించారు. అయితే రాజ్యసభ రూల్ 267 కింద సభా కార్యకలాపాలన్నీ నిలిపివేసి మణిపూర్‌పై చర్చ జరపాలని ఖర్గే పట్టుబట్టారు. దీనికి అనుమతించకపోవడంతో వాయిదాల పర్వం కొనసాగుతోంది. సోమవారం పార్లమెంట్ ఆవరణలో కూడా అధికార, విపక్ష పార్టీల ప్లకార్డులతో పోటాపోటీగా ఆందోళనలకు దిగాయి. పార్లమెంట్ గాంధీ విగ్రహం ఎదుట బీజేపీ ఎంపీలు ఆందోళన చేశారు. బెంగాల్ హింస, రాజస్థాన్‌లో మహిళలపై నేరాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని డిమాండ్ చేశారు. కాగా, ప్రధాని సభకు వచ్చి మణిపూర్ అంశంపై మాట్లాడితే ఇబ్బంది ఏమిటని కాంగ్రెస్ ప్రశ్నించింది. ఆయన సభకు వస్తే ఆకాశం విరిగి మీదపడిపోదంటూ వ్యాఖ్యానించింది. మరోవైపు, మణిపూర్ అంశంపై చర్చకు డిమాండ్ చేస్తూ అనుచితంగా వ్యవహరించారంటూ 'ఆప్' ఎంపీ సంజయ్ శర్మపై సోమవారం సస్పెన్షన్ వేటు పడింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిసేంత వరకూ ఆయనను సస్పెండ్ చేస్తున్నట్టు రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్‌కడ్ ప్రకటించారు.

# పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో రహదారుల విప్లవం

**జయభేరి, తిరుపతి :**

తిరుపతి నగరంలో ప్రారంభించిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, తీసుకురాభోతున్న మరిన్ని రహదారులతో పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతిలో రహదారుల విప్లవం మొదలైందని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతిలో నిర్మించబోవు మాస్టర్ ప్లాన్ రోడ్లను సోమవారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, టిటిడి జేఇఓ వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, ఎస్వీ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ రాజారెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, అధికారులు చెన్నారెడ్డి కాలనీ నుండి ఇస్కాన్ రోడ్డును కలిపే రహదారిని, ఎస్వీ యూనివర్సిటీ నుండి అలిపిరి వైపు వచ్చే రహదారులను, జబ్బార్ లే అవుట్ నుండి శ్రీదేవి కాంప్లెక్స్ వెనుక వచ్చే రహదారిని, శ్రీనివాసం వెనుక నుండి వై.ఎస్.ఆర్ మార్గ్ వైపు వచ్చే రహదారిని, సబ్ వేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో పెద్ద ఎత్తున ప్రజలకి ఉపయోగపడే రహదారుల నిర్మాణాన్ని తిరుపతి మునిసిపల్ కార్పోరేషన్ చాలా భాధ్యతతో, ప్రతిష్టాత్మకంగా తీసుకుని రోడ్లను వెడల్పు చేస్తే తప్ప ప్రజలకి సౌకర్యవంతంగా వుండదనే ఆలోచనతో 17 మాస్టర్ ప్లాన్ రోడ్లను, నగరంలో అంతర్గత రహదారులను, అలాగే ఫ్రీ లెప్టులను ఇలా అనేక రూపాలలో తీసుకురావాలనే తలంపుతో, ఒకవైపున టీటీడీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మరోవైపున ఎస్వీ యూనివర్సిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అనేక రూపాలుగా ఉన్నటువంటి సమస్యలన్నింటిని కూడా ఒకే దారికి తెచ్చి, అందరి సమన్వయంతో ఈ రహదారుల నిర్మాణం జరపాలని నిశ్చయంతో, మొత్తం అందరం కూడా యుద్ధ ప్రాతిపదిక మీద అధికారులందరూ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే భూమన తెలిపారు. తిరుపతిని ఒక గొప్ప వేదికగా మొత్తం ఆంధ్ర రాష్ట్రమే కాకుండా భారతదేశంలోనే ఒక రీసెర్చ్ చేయడానికి, రోడ్లను ఎలా ఆధునికరించడానికి తిరుపతి ఒక బ్రాండ్ గా తీసుకొని వచ్చే రోజు తొందరలోనే వస్తుందన్నారు. తిరుపతిలోని రహదారులకు, రోడ్లకు వెంకటేశ్వర స్వామికి సేవ చేసినటువంటి పుణ్యమూర్తులు, మహాత్ములు, దాసులు, చక్రవర్తులు, అర్చకులు, ఆళ్వారుల పేర్లను పెట్టడం జరుగుతుందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. టిటిడి జేఇఓ వీరబ్రహ్మం, ఎస్వీ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్లు మాట్లాడుతూ రహదారుల నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తామన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ మొదటి గేటు మీదుగా అలిపిరి వైపు ఒక ప్రధానమైన రహదారిని తీసుకురావడం జరుగుతుందని, దీని వలన నగర ప్రజలకే కాకుండా, స్విమ్స్, రుయా, బర్డ్, చిన్నపిల్లల ఆసుపత్రులకు వచ్చే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిఐపిలు నగరంలోకి రాకుండా అలిపిరి మార్గంలోకి తీసుకెళ్లేందుకు ఎస్వీ యూనివర్సిటీ నుండి ఎన్.సి.సి నగర్ వైపుగా అలిపిరి కలుపుతూ మరో ప్రధాన రహదారిని తీసుకురావడం జరుగుతుందన్నారు.

శ్రీనివాసం వెనుకవైపు ఒక రహదారిని తీసుకురావడం, అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ వైపు నుండి శ్రీనివాసం, మాధవంలకు వెళ్ళె యాత్రికుల కోసం సబ్ వేని మరింత విస్తరించి యాత్రికులకు పూర్తిగా అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరం చాలా ఇరుకైన రోడ్లతో ఉండడం, నగరం విస్తరించకపోవడానికి ప్రధాన కారణం సరియైన రహదారులు లేకపోవడమే అని గుర్తించడంతో తిరుపతి నగరంలో అంతర్గత రోడ్లను ఆధునికరించడంతోపాటు నగరం చుట్టూ నగర పరిధిలో వచ్చే మాస్టర్ ప్లాన్ రహదారులను తీసుకురావడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రారంభించిన మాస్టర్ ప్లాన్ రహదారులు ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారినాయని, త్వరలో రాబోవు రోడ్లతో తిరుపతి మరింత అభివృద్ధి వైపుకి వెలుతుందని అభినయ్ రెడ్డి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో టిటిడి చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, బొగ్గుల పుణిత, పుల్లూరు అమర్నాధ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం, డిఈ గోమతి, సర్వేయర్ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికీ,రాష్ట్రానికి బిజెపి ఒక శని గ్రహం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి

**జయభేరి, డోన్ :**

దేశానికీ, రాష్ట్రానికి బీజేపీ శనిగ్రహం అని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు& మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి అన్నారు, స్థానిక డోన్ పట్టణంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయం లో సోమవారం ఉదయం విలేకరుల సమావేశంలో డాక్టర్ తులసి రెడ్డి మాట్లాడుతూ... వైకాపా టీడీపీలు రాహు కేతువులు, బిజెపి చేతిలో వైకాపా టిడిపిలు కీలు బొమ్మలు బిజెపిలో బి అంటే బాబు జె అంటే జగన్ పి అంటే పవన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి రాష్ట్ర మీడియా చైర్మన్ అన్నారు,ఈ సమావేశంలో జే లక్ష్మీ నరసింహ యాదవ్, నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడురాష్ట్రానికి బీజేపీ ఒక శనిగ్రహంల వైకాపా, టీడీపీ పార్టీలు రాహు కేతువులుగా దాపరిచాయని అటు కేంద్రంలో ,ఇటు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన చారిత్రక ఆవశ్యకత ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి,మరియు నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జె లక్ష్మీ నరసింహ యాదవ్, అన్నారు,సమావేశనికి ముందు డిసిసి ప్రధాన కార్యదర్శి & డోన్ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి అధ్యక్షతన అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి పెన్షనర్ భవన్ లో ఏర్పాటు ఏర్పాటు చేసారు,కేంద్రమ్ లో బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం మోసం చేసిందని అన్నారు రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టింది, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ స్వస్తి పలికింది దుగ్గరాజపట్నం పోలవరం ప్రశ్నార్థకమైంది, విశాఖ రైల్వే జంక్షన్ ప్రస్తావనే లేదు, విశాఖ, విజయవాడ మెట్రో రైల్ లో చూసే లేదు ఆంధ్రుల ఆత్మ అభిమానానికి ప్రత్యేకమైన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెడుతుంది, ఆంధ్ర బ్యాంకు ను కాలగర్భంలో కలిపింది, బిజెపి దేశాన్ని అప్పుల భారత చేసింది 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాల పండిట్ నెహ్రూ మొదలుకొని మనోహన్ సింగ్ వరకు 13 మంది ప్రధానాల కాలంలో కేంద్ర ప్రభుత్వం 46 లక్షల కోట్ల రూపాయల అప్పు చేయగా కేవలం ఎనిమిది సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం ఆదనంగా 109 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసింది, బిజెపి దేశాన్ని అమ్మకానికి పెట్టింది ప్రభుత్వ రంగ సంస్థలను విమానాశ్రయాలు నౌకాశ్రయాలను రైల్వే స్టేషన్ అమ్మేస్తుంది.

పెట్రోల్ డీజిల్ వంటి గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు సామానికి అందుబాటులో లేవు. బిజెపి కక్ష రాజకీయాలు ఎక్కువయ్యాయి ప్రజలకు అత్యధిక బదులు



చచ్చేదినులు దాపరించాయి , సబ్కా వికాస్ బదులు సబ్కా వినాశ జరుగుతుంది ప్రాంతీయ పార్టీలైన వైకాపా టీడీపీ జనసేన పార్టీలకు ప్రత్యేక హోదా ఇచ్చే శక్తి లేదు తెచ్చే శక్తి శక్తి లేదు విభజన చట్టంలోని ఏ అంశాన్ని అమలు చేసే శక్తి లేదు. కానీ పెళ్లి ఇంటికాడ కుక్కలు సందడి చేసినట్లు గోల మాత్రం చేస్తుంటాయి బిజెపి చేతిలో కీలు బొమ్మలు కావాలి. బి అంటే బాబు జె అంటే జగన్ పి అంటే పవన్ అన్నట్లు తయారయ్యాయి. కాబట్టి దుష్ట చతుష్టాయాలా పార్టీలైన బిజెపి వైకాపా టిడిపి జనసేన పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి వస్తే తప్ప రాష్ట్రం బాగుపడదు అనీ తులసి రెడ్డి అన్నారు. అనంతరం డోన్ మండలం కొచ్చేరువు గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న రైతులను కలిసి అక్కడ ఉన్న వారి పరిస్థితిలు అడిగి తెలుసు కొన్నారు, కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి & డోన్ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సునీత జిల్లా కార్యదర్శి యు.జనార్ధన్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ అబీబ్ ఖాన్,డోన్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై శేఖర్ యాదవ్ ,మరియు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర పూణె లో దారుణం

**జయభేరి, ముంబై :**

మహారాష్ట్ర పూణె లో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఓ పోలీసు అధికారి తన భార్య, మేనల్లుడిని తుపాకీతో కాల్చి చంపాడు. అనంతరం తానూ ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు కోల్పోయాడు. బానర్ ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమరావతి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న భరత్ గైక్వాడ్ (57) బానర్ ప్రాంతంలో కుటుంబంతో కలిసి నివాసముంటున్నాడు. విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్న గైక్వాడ్.. తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో తన తుపాకీతో భార్య మోని గైక్వాడ్ (44) ను కాల్చి చంపాడు.కాల్పుల శబ్దం రావడంతో పక్క గదిలో నిద్రిస్తున్న గైక్వాడ్ కుమారుడు, మేనల్లుడు పరుగున అక్కడికి వచ్చారు. తలుపు తెరిచిన మేనల్లుడు దీపక్ (35) పై గైక్వాడ్ గన్నుతో కాల్చాడు. దీంతో అతడి ఛాతీపై బుల్లెట్ తగలడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం గైక్వాడ్ కూడా ఆత్మహత్య చేసుకుని మరణించాడు.'సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఏసీపీ మొదట తన భార్య తలపై కాల్పులు జరిపాడు. తుపాకీ కాల్పుల శబ్దం విన్న అతడి కుమారుడు, మేనల్లుడు పరుగున వచ్చి తలుపు తెరిచారు. దీంతో మేనల్లుడుపై గన్నుతో ఛాతీపై కాల్చాడు. ఆ తర్వాత గైక్వాడ్ తన తలపై కాల్చుకున్నాడు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు' అని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. అయితే, వీరి మరణానికి గల కారణాలు తెలియరాలేదని.. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# రైల్వే స్టేషన్ లో కొండముచ్చు హల్ చల్

**జయభేరి, వరంగల్ :**

వరంగల్ రైల్వే స్టేషన్ లో కొండముచ్చు హల్ చల్ చేసింది.నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే రైల్వే స్టేషన్ లో ఒక్కసారిగా కొండముచ్చు ప్రత్యక్షమవ్వడంతో ప్రయాణికులతో పాటు అదికారులు ఉలిక్కిపడ్డారు.దీంతో కొండముచ్చును అక్కడ్నుంచి తరలించడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# నాలుగు కాళ్ల కొంగ

**జయభేరి, భీమవరం :**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం దిరుసుమర్రులో నాలుగు కాళ్ళ కొంగ ప్రత్యక్షమైంది. దాసరి అజయ్ కుమార్ ఇంటి వద్ద ఒక తెల్లటి కొంగ కనిపించింది. అజయ్ కుమార్ కొంగ దగ్గరకు వెళ్ళినా అది కదలకుండా అలానే ఉంది. కొంగను పట్టుకున్న అజయ్ కుమార్ ఆశ్చర్యపోయాడు. మామూలుగా కొంగలకు రెండు కాళ్ళు ఉంటాయి. కానీ ఈ కొంగకు నాలుగు కాళ్ళు ఉన్నాయి. నాలుగు కాళ్ళు ఉన్న కొంగను స్థానికులు ఆశ్చర్యంగా చూశారు. నడవలేని స్థితిలో ఉన్న కొంగను స్థానికులే ప్రస్తుతం ఆహారం, నీరు అందిస్తున్నారు.

# కుట్రలో టీడీపీ ఓట్లు తొలగింపు

**జయభేరి, నర్సీపట్నం :**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటమిని ముందే గ్రహించి కుట్రపూరితంగా టిడిపి ఓట్లను తొలగిస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి పోలీటు బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నంలో ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అనుకూల ఓటర్లను వాలంటీర్ల సహాయంతో అక్రమంగా తొలగిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మౌనంగా ఉందని అన్నారు.

# ప్రపంచ అవినీతిపరురాలు కవిత



**జయభేరి, జగిత్యాల :**

ఎమ్మెల్సీ కవితపై మరోసారి బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ విమర్శలు గుప్పించారు. ప్రపంచ అవినీతిపరురాలు కవిత అంటూ వ్యాఖ్యానించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. ''నా మీద పోటీ చేసేందుకు కవిత భయపడుతోంది. వేరే అభ్యర్థిని బరిలో ఉంచి నన్ను ఓడిస్తుందట. లిక్కర్ స్కామ్‌లో ఇప్పటికే డిప్యూటీ సీఎం సిసోడియా జైలు పాలయ్యారు. ఆయనను చూసేందుకు కవితక్క కూడా పోతాది. అందరూ దేవున్ని మొక్కండి కవిత జైలుకు పోవాలని. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నాకు తండ్రితో సమానం. కానీ కాంగ్రెస్ పని అయిపోయింది.'' అని అరవింద్ వ్యాఖ్యానించారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**జయభేరి, జగిత్యాల :**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,ఐటి,పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 47 వ జన్మదిన సంబరాలు సోమవారం పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు ,ప్రజాప్రతినిధులు ,అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి అందించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్,ప్రజా ప్రతినిదులు ,నాయకులు తదితరులు ఉన్నారు.

# పెళ్లాలనే కాదు... అన్నీ మారుస్తాడు

**విజయవాడ, జూలై 24, (న్యూస్ పల్స్)**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ పెళ్లాలనే కాదు.. పార్టీలను కూడా మారుస్తాడు అంటూ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు మంత్రి జోగి రమేష్.. వెంకటపాలెంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ చరిత్రను తిరగ రాస్తున్నారు.. అమరావతిలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉండాలంటే చంద్రబాబు సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందని అన్నాడు.. కానీ, రాజధానిలో జగన్ 50 వేల మందికి ఇళ్లు కట్టిస్తున్నారు.. పెత్తందార్ల పక్కన పేదలు ఉండకూడదని కోర్టుకు వెళ్లిన వ్యక్తి చంద్రబాబు అంటూ మండిపడ్డారు. కుక్కలకు కూడా సీజన్ ఉంటుంది.. చిత్తకార్తి సమయంలో కుక్కలు కూడా రోడ్డు మీదకు వచ్చి మొరుగుతాయి.. ఇటువంటి చిత్తకార్తి కుక్కలు ఎన్నికల సీజన్ లో రోడ్డు మీదకు వస్తున్నాయి అంటూ మండిపడ్డారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ పై ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు మంత్రి జోగి రమేష్. చంద్రబాబు ముసలి నక్క , పవన్ కల్యాణ్ పిచ్చికుక్క, పవన్ కల్యాణ్ పెళ్లాలనే కాదు పార్టీలను కూడా మారుస్తాడు అంటూ ఫైర్ అయ్యారు. మార్చటం, తార్చటం పవన్ కల్యాణ్ వెన్నతో పెట్టిన విద్య అన్న ఆయన.. ఢిల్లీలో విగ్గు రాజుతో కలిసి కంపెనీ పెట్టు.. ఏ పార్టీని ఏ పార్టీతో కలపాలో కంపెనీ పెట్టు అంటూ ఎద్దేవా చేశారు. సీఎం జగన్ పేదలకు అన్నం పెడుతున్నాడు.. గూడు కల్పిస్తున్నాడు.. జగన్ ను ఎవరూ టచ్ కూడా చేయలేరన్నారు. మా వెంట్రుక కూడా పీకలేరు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఊరపంది తిరిగినట్లు ఒకడు రోడ్ల పై తిరుగుతున్నాడు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి జోగి రమేష్.

# అట్టహాసంగా ప్రారంభమైన తెలంగాణ ట్రై క్రీడా వేడుకలు

**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కె. తారక రామారావు గారి జన్మదినం సందర్భంగా ఈరోజు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ట్రై క్రీడా వేడుకలు నెక్లెస్ రోడ్ వద్ద ఘనంగా ప్రారంభమైనాయి. తదుపరి ఇందిరా పార్కులో రోలల్ స్కేటింగ్ పోటీలను మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ప్రారంభించి స్కేటర్లను ఉత్సాహపరిచారు. మధ్యాహ్నం యూసుఫ్‌గూడా, కెవిబిఆర్ ఇండోర్ స్టేడియంలో మహిళల రెజ్లింగ్ పోటీలు ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గౌరవ కేసీఆర్ గారి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న యూత్ ఐకాన్ కేటీఆర్ గారి జన్మదినం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించుకోవడం సంతోషకరమని అన్నారు. గత దశాబ్ది కాలం నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత కల్పించిందని క్రీడారంగ రిజర్వేషన్లు, నియోజకవర్గాల్లో స్టేడియాల నిర్మాణం, అంతర్జాతీయ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, నగదు ప్రోత్సాహకాలు వంటి నిర్ణయాలతో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, క్రీడా శాఖ అభివృద్ధిలో మంత్రి కేటీఆర్ గారి ప్రోత్సాహం, సహకారం ఎంతో ఉందని ఆయన తెలిపారు. ఇటీవల విజయవంతంగా నిర్వహించిన 'సీఎం కప్ ' 2023' స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకుపోవడానికి ఈ క్రీడా పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు.ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సైక్లింగ్ స్కేటింగ్, రెజ్లింగ్ అంశాలలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు క్రీడాకారుల నుండి భారీ ఎత్తున స్పందన లభించిందని, యువ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారని వివరించారు. ఈ క్రీడా పోటీల విజయవంతానికి ముందుకు వచ్చిన తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్, తెలంగాణ రోలల్ స్కేటింగ్ అసోసియేషన్, తెలంగాణ ఆమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఐటి పారిశ్రామిక అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర వహిస్తూ ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడంలో కెటిఆర్ గారి కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఛైర్మన్లు పల్లె రవికుమార్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, బిసి కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గద్దం శ్రీనివాస్ యాదవ్‌లు అతిథులుగా హాజరైనారు. తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లారెడ్డి, దత్తాత్రేయ వెటర్న్ సైక్లిస్ట్ మర్రి లక్ష్మారెడ్డి, తెలంగాణ రోలల్ స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సిహెచ్ సురేష్, నిర్మల్‌సింగ్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు నర్సింగ్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రేమ్‌రాజ్, ప్రభుత్వ ఫిజికల్ కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ కోచ్‌లు రవీందర్, గోకుల్, జితేందర్, జైపాల్, విజయభాస్కర్, సుధాకర్, శ్రీకాంత్, క్రీడా అధికారులు, క్రీడాభిమానులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరుగో.. పరుగు

**జయభేరి, హైదరాబాద్ :**

మరొక మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు తెలంగాణలో రానున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులంతా ఇప్పుడు తమ ఏరియాలో ఉన్న పోలీస్ స్టేషన్ లు , సబ్ డివిజన్ సంబంధించిన పోస్టింగ్ల విషయంలో జాగ్రత్త వహిస్తున్నారు ...గత కొంతకాలంగా వారం రోజుల వ్యవధిలో తెలంగాణలో జరిగిన డిఎస్పీల పోస్టింగులు పొలిటికల్ పోస్టింగులు అనే విమర్శలు వినిపిస్తున్నాయి.వారం రోజుల వ్యవధిలో తెలంగాణ పోలీసు లో 175 మంది డిఎస్పీలకు పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది .. ఇంత హడావుడిగా పోస్టింగులు వేయడం వెనకాల అసలు రీజన్ అంత మరొక మూడు నెలల్లో తెలంగాణలో ఎన్నికలు ఎన్నికలు రావడమే... డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమవుతుండగా.. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు అనుసారంగా ఈసీ అభ్యంతరం వ్యక్తం చేయకుండా తమకు నచ్చిన వారి పోస్టింగ్స్ కోసం ఇప్పటినుంచే ప్రజాప్రతినిధులు లెటర్లు ఇస్తున్నారు ...దాదాపు తెలంగాణలో ఉన్న అన్ని సబ్ డివిజన్లకు సంబంధించి అన్ని డివిజన్లకు డీఎస్పీలు అంతా కూడా పోస్టింగులు మారిపోయాయి ...ఈ 175 మంది బదిలీల్లో ఎక్కువ శాతం అనేక నియోజకవర్గాలకు చెందినటువంటి పోస్టింగ్ లిస్టు డిజిపి ఆదేశాలు జారీ చేశారు. ఇవన్నీ కూడా పొలిటికల్ పోస్టింగ్ అనే విమర్శలు వస్తున్నాయి.ఎమ్మెల్యే కన్సన్ లెటర్ ఇస్తేనే పోస్టింగులు ఉన్నాయి..అంటూ పెద్ద ఎత్తున వివాదం ఒకవైపు నడుస్తున్న సమయంలోనే డిఎస్పి లకు పెద్ద ఎత్తున పోస్టింగ్స్ వచ్చాయి ...జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు మంత్రుల సిఫార్సు లెటర్స్ తో చాలా మంది పోస్టింగ్‌లు తీసుకుంటున్నారు... మూడు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమకు వచ్చిన వారిని పోస్టింగ్ చేసుకుంటే ఎన్నికల సమయంలో తమకు నచ్చినట్టుగా తాము చెప్పినట్టుగా వింటారనే ఒక ఆశతో ఎమ్మెల్యేలు తమకు నచ్చిన వారికి, తమకు దగ్గర వారికి, తాము ఏ పని చెప్పినా చేస్తామని చెప్పుకునే వారికి ఈ సిఫారసు లేఖలు ఇచ్చి పోస్టింగ్స్ కోసం ట్రై చేస్తున్నారు.

# పొట్టి క్రికెట్‌కు గుడ్ బై చెప్పనున్న అశ్విన్, భువనేశ్వర్.. కారణం అదేనా..?

భారత జట్టు సీనియర్ ఆటగాళ్లు రవిచంద్రన్ అశ్విన్ భువనేశ్వర్ కుమార్ టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికే ఆలోచనతో ఉన్నారు. గత కొంత కాలంగా పొట్టి ఫార్మాట్‌లో అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించాలనే ఉద్దేశంతో ఉన్నట్టు తెలుస్తోంది. నిరుడు టీ20 ప్రపంచ కప్ లో ఆడిన అశ్విన్ ఈ ఏడాది టీమిండియా తరఫున ఒక్క టీ20 కూడా ఆడలేదు. భువనేశ్వర్ కుడా గత నవంబర్ తర్వాత జాతీయ జట్టులో కనిపించలేదు. దీంతో, ఆగస్టులో మొదలయ్యే ఐర్లాండ్ సిరీస్‌కు జట్టును ప్రకటించిన అనంతరం వీరిద్దరూ టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అశ్విన్ టీమిండియా తరఫున 65 టీ20లు ఆడి 72 వికెట్లు పడగొడితే.. భువీ 87 మ్యాచ్‌ల్లో 90 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియాలో జరిగిన ప్రపంచ కప్ తర్వాత సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా పొట్టి ఫార్మాట్‌కు దూరంగానే ఉంటున్నారు. అయితే.. వచ్చే ఏడాదే పొట్టి ప్రపంచ కప్‌లో వీరి భవిష్యత్తుపై స్పష్టత లేకుండా పోయింది. ముఖ్యంగా ఫిట్‌నెస్ పరంగా పాతికేండ్ల కుర్రాడిని సైతం పక్కకు నెట్ట గల కోహ్లీ.. ఈ ఫార్మాట్‌లోనూ మరింతకాలం కొనసాగే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. పాకిస్థాన్‌పై విరాట్ ఆడిన (82 నాటౌట్) విధ్వంసక ఇన్నింగ్స్‌ను ఇప్పట్లో అభిమానులు మరిచిపోలేరంటే అతిశయోక్తి కాదు. భారత జట్టు వెస్టిండీస్ పర్యటన తర్వాత ఐర్లాండ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది.

కరీబియన్లతో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సీనియర్ సెలెక్షన్ కమిటీ ఇప్పటికే జట్టును ప్రకటించింది. ఇందులో రెగ్యులర్ ప్లేయర్లకు విశ్రాంతినిచ్చి.. ఎక్కువ శాతం యంగ్ ప్లేయర్లకు అవకాశం ఇచ్చింది. దీంతో హైదరాబాదీ కుర్రాడు ఠాకూర్ తిలక్ వర్మ తొలిసారి భారత జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. వచ్చే నెలలో జరుగనున్న ఐర్లాండ్ సిరీస్‌కు కూడా త్వరలోనే జట్టును ప్రకటించనున్నారు. ఈసారి కూడా యువ ఆటగాళ్లకే పెద్ద పీట వేసే చాన్స్‌లు ఉన్నాయి.



# ప్రాజెక్టులకు జలకళ

**జయభేరి, విజయవాడ :**

ఎడతెరిపి లేని వానలతో ఉక్కిరిబిక్కిరౌతున్నాయి తెలుగు రాష్ట్రాలు. ఎగువన కురుస్తున్న కుండపోత కారణంగా గోదావరి నదిపై ప్రాజెక్టులన్నీ జలకళను సంతరించుకున్నాయి. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద పోటెత్తింది. పూర్తిస్థాయి నీటి మట్టానికి పది అడుగుల దిగువకు చేరుకుంది వరద. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టులోనూ ఇదే జల దృశ్యం రిపీటైంది. నిర్మల్ జిల్లాలోని స్వర్ణ ప్రాజెక్టులో గరిష్టస్థాయికి చేరుకుంది నీటిమట్టం. కడెం ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో 14 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువ ప్రాజెక్టుల నుంచి వస్తున్న వరదలతో గోదావరి ఉధృతి పెరుగుతోంది. రెండు రోజులుగా హెచ్చుతగ్గులతో దోబూచులాడుతోంది గోదారి నీటిమట్టం. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ప్రస్తుతం నిలకడగా ఉంది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. కరకట్ట వద్ద స్నానఘట్టాలు మునిగిపోయాయి. మళ్ళీ వరద పెరిగే ప్రమాదం ఉందని, లోతట్టు ప్రాంతాల్ని అప్రమత్తం చేశారు అధికారులు. తాలిపేరు ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో 27 గేట్లు ఎత్తివేసి 27 వేల 541 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 74 మీటర్లైతే... ప్రస్తుత నీటిమట్టం 72.50 మీటర్లు. అటు... అదుపు తప్పి పొంగి ప్రవహిస్తోంది పెన్‌గంగ. హైవేను ముంచెత్తి.. సరిహద్దు గ్రామాల్ని రౌండప్ చేసింది. ఏపీలో గోదారి జిల్లాలపైనా పగబట్టింది వరద. రాజమండ్రిలో ఉగ్రరూపం దాల్చింది గోదావరి. గంటగంటకూ పెరుగుతున్న నీటి ఉధృతి పెరుగుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రాచలం నుంచి ఇన్‌ఫ్లో పెరగడంతో ధవళేశ్వరం వద్ద నీటిమట్టం పెరుగుతోంది. నది పరివాహక ప్రాంతాల్ని ఖాళీ చేయించారు. రాజమండ్రిలోని స్నాన ఘట్టాల గేట్లు మూసివేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది. వైనతేయ, వశిష్ట, గౌతమి నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కాజ్‌వేలపైకి వరద నీరు చేరి లంక భూములు కోతకు గురవుతున్నాయి. నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలో వరద నీటితో చిక్కుకున్నాయి లంక గ్రామాలు. వరద పోటుకు పంటలన్నీ నీట మునిగాయి. అరటి, కూరగాయల పంట భూములన్నీ నదిని తలపిస్తున్నాయి.



లబోదిబోమంటున్నాడు రైతన్న. రాజమండ్రి రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిపై నిషేధాజ్ఞలు విధించారు. గామన్ బ్రిడ్జిపై నుంచి భారీ వాహనాలను దారిమళ్లించారు. తెలంగాణలో మరో మూడు రోజులు భారీ వర్షాలు తప్పేలా లేవు. 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయంటోంది ఐఎమ్‌డీ. ఏపీకి మరో వారంపాటు భారీ వర్ష సూచన ఉంది. ఉత్తర కోస్తాలో అతిభారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది వాతావరణశాఖ. దీంతో ప్రాజెక్టుల్లో నీటిమట్టాలపై నిఘా పెట్టింది ఇరిగేషన్ యంత్రాంగం.

# కేటీఆర్ పుట్టిన రోజు వేడకలు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో క్రేజ్ ఉన్న పొలిటికల్ లీడర్ కల్వకుంట్ల తారకరామారావు. రాష్ట్రానికి పెట్టుబడులు తేవాలన్నా.. ప్రతిపక్షాలపై పంచ్‌లు పేల్చాలన్నా కేటీఆర్ స్టైలే వేరు. ఆయన స్పీచ్‌లు అంతే అట్రాక్టివ్‌గా ఉంటాయి. నేడు ఆయన జన్మదినం సందర్భంగా.. శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ, ఇండియా మాత్రమే కాదు.. జపాన్‌లో సైతం కేటీఆర్ బర్త్ డే వేడుకలు చేస్తున్నారు. అక్కడి అభిమానులు కేక్ కట్ చేసి.. మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. దీంతోపాటు అమెరికా, యూకే, దుబాయిలోనూ పెద్ద ఎత్తున కేటీఆర్ పుట్టినరోజు జరిపారు.

**అనాధ పిల్లలకు ల్యాప్ టాప్**

జూలై 24వ తేదీ అంటే ఈరోజు రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ 47వ జన్మదినం. ఈ సందర్భంగా మంత్రి కేటీ రామారావు యూసుఫ్ గూడలోని స్టేట్ హోమ్‌లో 10, 12 తరగతుల్లో ప్రతిభ కనబరిచిన 47 మంది విద్యార్థులకు వ్యక్తిగతంగా చేయూత ఇచ్చారు. 'గిఫ్ట్ ఎ స్మైల్' కింద ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న మరో 47 మంది పిల్లలకు కూడా మద్దతుగా నిలిచేందుకు సిద్ధమయ్యారు. ట్విట్టర్ వేదికగా తన ప్లాన్ వివరించారు కేటీఆర్. ప్రతీ ఒక విద్యార్థికి ల్యాప్ టాప్ తో పాటు రెండేళ్ల కోచింగ్ ఇప్పిస్తానని ప్రతిజ్ఞ చేశారు. తన పుట్టిన రోజు నాడు ప్రకటనలపై డబ్బు ఖర్చు పెట్టడం కంటే అనాథ పిల్లలకు సాయం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. తమ కలల సాకారం కోసం నిత్యం పరితపిస్తున్న విద్యార్థులే రాష్ట్ర సంపద అని వెల్లడించారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (SATS) ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులో నీరా కేఫ్ పాయింట్ వద్ద కేక్ ను కట్ చేశారు. అనంతరం సైక్లింగ్ స్పోర్ట్స్ మీట్ ను చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నీరా కేఫ్ లో.. రాష్ట్ర ప్రభుత్వ వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పల్లె రవికుమార్ గౌడ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, బీసీ కమిషన్ సభ్యులు కే. కిషోర్ గౌడ్, అర్జున అవార్డు గ్రహీత అనూప్, మాజీ చైర్మన్ జి. శ్రీనివాస్ యాదవ్, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, కార్యదర్శి దత్తాత్రేయ, మర్రి లక్ష్మారెడ్డి, ప్రేమ్ రాజ్, క్రీడాకారులతో కలిసి ఆరోగ్య ప్రదాయిని నీరాను త్రాగారు. నీరాలో ఉన్న ప్రకృతి సిద్ధమైన ఔషధ గుణాలు ఆరోగ్యానికి చాలా మంచివని తెలిపారు. నీరా కిడ్నీ, క్యాన్సర్ వంటి రోగాలు రాకుండా కాపాడుతుందనీ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ వివారించారు. బీఆర్ఎస్ పార్టీ నేత అలిశెట్టి అరవింద్.. మంత్రి కేటీఆర్ కు వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 12 అడుగుల ఎత్తు 45 అడుగుల వెడల్పు కలిగిన భారీ బస్సుకు ఇరువైపులా మంత్రి కేటీఆర్ సారథ్యంలో సాధించిన విజయాలను వివరిస్తూ రాసి ఉన్న పోస్టర్ ను కట్టారు. టీ హబ్, దుర్గం చెరువు ఫ్లైఓవర్, టీ వర్క్స్, నగరంలోని పలు ఫ్లైఓవర్లను ఇందులో పొందుపరిచారు. ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన ఈ వాహనం పది రోజుల పాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో సంచరిస్తుంది. మాటల్లో కాదు అతి తక్కువ కాలంలో అభివృద్ధిని చేసి చూపించిన తమ నేత కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్లు అలిశెట్టి పేర్కొన్నారు.





# ఫ్లెక్సీ కడుతూ అభిమాని మృతి

**జయభేరి, గుంటూరు :**

హీరోల పై ఉన్న అభిమానాన్ని చాటుకునేందుకు అభిమానులు చేసే పనులు కొన్నిసార్లు వాళ్ల ప్రాణాలకే ప్రమాదంగా మారుతూ ఉంటుంది. ఇప్పటికే కొందరు అభిమానులు తమ హీరో పై అభిమానాన్ని చాటుకునేందుకు ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటనల్ని మనం చూసాం. తాజాగా మరోసారి ఓ స్టార్ హీరో అభిమానులు ఫ్లెక్సీలు కడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ప్రముఖ తమిళ హీరో సూర్య పుట్టినరోజు వేడుకల్లో తాజాగా ఓ విషాద సంఘటన చోటుచేసుకుంది. తమ అభిమాన హీరో పుట్టినరోజు సందర్భంగా ఇద్దరు యువకులు కరెంట్ షాక్ తగిలి మృతి చెందారు. ఇక ఆ యువకుల మృతికి సూర్య ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేస్తున్నారు. గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం కోటప్పకొండ సమీపంలోని మోపు వారి పాలెంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సూర్య పుట్టినరోజు సందర్భంగా అతని ముగ్గురు అభిమానులు ఆదివారం తెల్లవారుజామున ఫ్లెక్సీలు కట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ సమయంలో పక్కనే ఉన్న కరెంటు స్తంభం నుంచి షాక్ కొట్టింది. ఫ్లెక్సీ ఇనుప ఫ్రేమ్ కావడంతో ఆ ఫ్లెక్సీ కి పైన ఉన్న విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో ఇద్దరు యువకులు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇక ఈ ఘటనలో వెంకటేష్, సాయి అనే ఇద్దరు యువకులు మృతిచెందగా మరొకరికి గాయాలు అయ్యాయి. గాయపడిన అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. కాగా మృతులు సాయి, వెంకటేష్ ఇద్దరూ డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్నట్టు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ఇక ఈ విషయం తెలుసుకుని చలించిపోయిన సూర్య తాజాగా మృతుల కుటుంబాలను వీడియో కాల్ లో పరామర్శించారు. వాళ్లకు ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే మృతుల్లో ఒకరి సోదరి తను డిగ్రీ చదివానని, ఉద్యోగం ఇప్పించమని కోరగా.. సూర్య తప్పకుండా తన బాధ్యత తీసుకుంటానని తెలిపారు.

అంతేకాకుండా ఉద్యోగం తో పాటు వారి కుటుంబాలకి అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని చెప్పి వారిలో ధైర్యాన్ని నింపారు. కాగా ప్రస్తుతం సూర్య 'కంగువ' అనే పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తున్నారు. స్టూడియో గ్రీన్, యు వి క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకి శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఆదివారం సూర్య పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి గ్లిమ్స్ రిలీజ్ చేశారు. ఇక ఈ గ్లిమ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా గ్లిమ్స్ లో విజువల్స్, సూర్య గెటప్, దేవిశ్రీప్రసాద్ బిజిఎం ఓ రేంజ్ లో ఉన్నాయి. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్న ఈ సినిమాలో సూర్య సరసన దిశాపటాని హీరోయిన్గా నటిస్తోంది. సినిమాలో సూర్య ఐదు విభిన్న తరహా పాత్రలో కనిపించినట్లు సమాచారం. సూర్య కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాని 2024 ప్రథమార్థంలో విడుదల చేయనున్నారు.




# సెక్స్ సీన్ లో భగవద్గీత

**జయభేరి, న్యూయార్క్ :**

క్రిస్టఫర్ నోలాన్ మరో అద్భుత సృష్టి ఓపెన్హైమర్.. ప్రపంచవ్యాప్తంగా దూసుకెళుతోంది. అయితే.. ఇండియాలో మాత్రం ఈ సినిమా వివాదంలో చిక్కుకుంది. కారణం ఏంటంటే.. "ఓపెన్హైమర్".. సినీ ప్రపంచంలో ఈ సినిమా ఇప్పుడొక హాట్ టాపిక్. దిగ్గజ దర్శకుడు క్రిస్టఫర్ నోలాన్ మరో అద్భుత సృష్టిగా ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లతో దూసుకెళుతోంది ఈ మూవీ. అయితే.. ఇండియాలో మాత్రం ఈ సినిమా ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. సినిమాలోని ఓ సెక్స్ సీన్లో భగవద్గీత కనిపించడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఆటమ్ బాంబ్ను తయారు చేసిన రాబర్ట్ ఓపెన్హైమర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు క్రిస్టఫర్ నోలాన్. ఇందులో హీరోగా ప్రముఖ హాలీవుడ్ నటుడు సిలియన్ మర్ఫీ నటించారు. అయితే ఓ సీన్లో.. ఓపెన్హైమర్ సెక్స్ చేస్తూ, భగవద్గీత చదువుతున్నట్టు కనిపించిందని తెలుస్తోంది! ఇది ఇండియాలో చాలా మందికి నచ్చలేదు. సోషల్ మీడియాలో దీనిపై ఇప్పుడు చాలా చర్చ జరుగుతోంది. "సెక్స్ చేస్తుండగా.. ఓ మహిళ, ఓ పురుషుడి చేత భగద్గీత చదివిస్తుంది. ఈ సీన్ ఓపెన్హైమర్ సినిమాలో ఉంది. దీనిపై కేంద్ర సమాచారశాఖ అత్యవసరంగా దర్యాప్తు చేపట్టాలి. దీనిని తెరకెక్కించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి," అని సేవ్ కల్చర్ సేవ్ ఇండియా ఫౌండేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. "సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్సీ) ఈ సీన్ని ఎందుకు తొలగించలేదు? ఈ సీన్తో సినిమాకు ఎలా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు?" అని సంబంధిత ఫౌండేషన్ మండిపడింది. టెనెంట్, ఇంటర్స్టెల్లర్, ఇన్సెప్షన్ వంటి అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు క్రిస్టఫర్ నోలాన్. అయితే.. ఆయన చేసిన ఓపెన్హైమర్కు 'ఆర్' రేటింగ్ సర్టిఫికేట్ దక్కింది. నోలాన్ సినీ చరిత్రలో ఇదే తొలిసారి. కాగా.. ఇండియాలో మాత్రం ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికేట్ వచ్చింది. పలు నివేదికల ప్రకారం.. చాలా సీన్లను సినీ బృందం స్వయంగా కట్ చేసింది. ఇండియాలో ఎలాగో వాటిని సెన్సార్ బోర్డు ఆమోదించదని భావించే.. ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. కాగా.. తాజా వివాదంతో సెన్సార్ బోర్డుపైనా విమర్శలు ఎదురవుతున్నాయి. మరి దీనిపై సెన్సార్ బోర్డు ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. ఇక ఓపెన్హైమర్ విషయానికొస్తే.. ఈ సినిమా జులై 21న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. వారాంతం ముగిసే సరికి ఈ చిత్రానికి 165మిలియన్ డాలర్ల వసూళ్లు వస్తాయని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇండియాలో తొలి రెండు రోజులు ఈ సినిమా రూ. 31 కోట్లను వసూలు చేసుకుంది.

# శివలింగంపై సైంటిఫిక్ సర్వే

**జయభేరి, లక్నో :**

వారణాసిలోని ప్రఖ్యాత జ్ఞానవాపి మసీదు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మసీదులో సైంటిఫిక్ సర్వే చేయించాలన్న హిందూ సంఘాల తరపు న్యాయవాదుల పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న వారణాసి కోర్టు అందుకు తగినట్లుగా ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలతో భారీ బందోబస్తు మధ్య ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు మసీదు ప్రాంగణానికి చేరుకున్నారు. సైంటిఫిక్ ఎవిడెన్స్ సేకరించే పనులను మొదలుపెట్టారు. కాశీలో విశ్వనాధుడి ఆలయాన్ని ఆనుకుని ఉండే ఈ మసీదు హిందూ దేవాలయమని హిందువులు, కాదు ఇది మసీదు మహమ్మదీయుల మధ్య మొదలైన వివాదం ప్రస్తుతం కోర్టులో ఉంది. గతంలోనూ కోర్టు ఆదేశాలతో అధికారులు సర్వే చేపట్టగా ఓ శివలింగంలాటి ఆకృతి మసీదులో వెలుగు చూసింది. అయితే అది శివలింగం కాదని వాటర్ ఫౌంటేన్ అని ఇస్లాం మత పెద్దలు కోర్టును ఆశ్రయించారు. ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకున్న వారణాసి కోర్టు..ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా తో సైంటిఫిక్ సర్వే చేయించాలని ఆదేశాలు జారీ చేయటంతో ఈ రోజు అధికారులు సర్వే మొదలు పెట్టారు.

# దడ పుట్టిస్తున్న ధరలు

**జయభేరి, హైదరాబాద్ :**

వర్షాలతో సతమతం అవుతున్న జనాలకు కూరగాయల ధరలు మరింత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో చాలా చోట్ల వరదలు ముంచెత్తుతున్నాయి. ముఖ్యండా దేశ రాజధాని ఢిల్లీలో మళ్లీ యమునా నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. హిమాచల్ ప్రదేశ్‌లోనూ వరదలు చుట్టుముట్టాయి. ఫలితంగా పంట నష్టం వాటిల్లింది. ఇప్పటికే ఈ ప్రభావం టమాటా ధరల రూపంలో చూస్తూనే ఉన్నాయి. రోజువారీ వంటల్లో వినియోగించే టమాటాల ధరలు పెరగడం వల్ల చాలా మంది వాటిని కొనడమే తగ్గించారు. ప్రస్తుత వరదల కారణంగా ఒక్క టమాటానే కాకుండా అన్ని కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కొత్తిమీర కట్ట నుంచి అల్లం, సొరకాయ, క్యాప్సికమ్ ప్రియమైపోయాయి. గత నెల రోజుల్లోనే కూరగాయల ధరలు 2040% వరకూ పెరిగాయి. ఫలితంగా...సామాన్యుడి బడ్జెట్ తలకిందులవుతోంది. ఢిల్లీ లో వరదల కారణంగా పలు రాష్ట్రాలకు కూరగాయ సరఫరా ఆగిపోయింది. యమునా నదీ తీర ప్రాంతాల్లోని పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. పండ్ల సాగుపైనా ప్రభావం పడింది. గ్రాసరీ స్టోర్‌లలో కొన్ని కూరగాయలు అసలు అందుబాటులో ఉండడం లేదు. అరటి కాయలు ఒక్కొక్కటి 20 రూపాయలు చెబుతున్నారు. ఆకు కూరల సంగతి సరే సరి. ఒకప్పుడు 20 రూపాయలు ఇస్తే ఇంటిల్లపాది ఏదైనా ఆకుకూర తినేటోళ్లు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రెండు చిన్న చిన్న కట్టలు కట్టి 20 రూపాయలు చెబుతున్నారు. గట్టిగా తింటే ఒకరికి కూడా సరిపోని పరిస్థితి ఉంది. పాలకూర, తోటకూర, గోంగూర, బచ్చల కూర ఇలా ఏ ఆకు కూర తీసుకున్నా ఇదే పరిస్థితి. కొత్తిమీర, పుదీనా అయితే వాసన చూడటానికి కూడా వీల్లేనంతగా పెరిగిపోయింది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసినా అవి మార్కెట్ కి మించి డబ్బులు వసూలు చేస్తున్నాయి. నిజానికి బయటి మార్కెట్ తో పోల్చుకుంటే కొన్ని వెజిటెబుల్స్ ధరలు ఆన్‌లైన్‌లో తక్కువగా ఉంటాయి. కానీ..ఇప్పుడు అవి కూడా ప్రియమైపోయాయి. గ్రేటర్ నోయిడాలో కిలో టమాటా ధర రూ.250కి చేరుకుంది. అల్లం ధరలూ దడ పుట్టిస్తున్నాయి. కిలో రూ.300కి తగ్గడం లేదు. సొరకాయ, బెండకాయ, కాలీఫ్లవర్ కూడా టమాటాతో పోటీ పడుతున్నాయి. ఈ ధరల పెరుగుదల కారణంగా గతంలో కిలో కొనేవాళ్లు ఇప్పుడు అరకిలోతో సరిపెట్టుకుంటున్నారు. ఉన్నవాటితోనే ఎలాగోలా వండుకుంటున్నారు. కిలో బెండకాయ రూ.60100 వరకూ పలుకుతోంది. సొరకాయ కిలో రూ.50 వరకూ ఉంటోంది. ఇక సుగంధ ద్రవ్యాల ధరలూ ఇలాగే మండి పోతున్నాయి. ఉప్పు, నూనె, పప్పులు, చక్కెర ధరలూ పెరిగాయి. కిలో ఉప్పు ప్యాకెట్ రూ.24 ఉండగా..ఇప్పుడది చాలా చోట్ల రూ.3035 వరకూ పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో రెండు మూడు నెలలుగా ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఊహించిన దాని కంటే ఎక్కువ వర్షపాతం నమోదవడం వల్ల భారీ నష్టం వాటిల్లింది. యాపిల్స్ ఓ బాక్స్ ధర గతంలో రూ.1,200 ఉండగా..ఇప్పడది రూ.1,500 వరకూ పెరిగిపోయింది.

# పవన్ పై పరువునష్టం కేసు

**జయభేరి, విజయవాడ :**

విజయవాడ సివిల్ కోర్టులో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై పరువునష్టం పిటిషన్ దాఖలైంది.. పవన్‌పై పిటిషన్ వేశారు ఓ వాలంటీర్.. ఇక, వాలంటీర్ ఇచ్చిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించారు న్యాయమూర్తి.. తమపై పవన్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల మానసిక వేదనకు గురై న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించినంటున్నారు మహిళా వాలంటీర్.. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద పిటిషన్ దాఖలు చేశారు వాలంటీర్ తరపు న్యాయవాదులు.. బాధితురాలు పవన్ వ్యాఖ్యల పట్ల మనోవేదనకు గురయ్యారని.. కోర్టును ఆశ్రయించిన తర్వాత కచ్చితంగా విచారణ జరుగుతుంది.. బాధితురాలి స్టేట్మెంట్ రికార్డ్ చేసిన తర్వాత పవన్ కల్యాణ్‌కు కోర్టు నోటీసులు ఇస్తుందని తెలిపారు. అయితే, ఈ కేసులో పవన్ కల్యాణ్ కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుందంటున్నారు బాధితురాలి తరపున న్యాయవాదులు.. విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది.. వాలంటీర్లలో అధికశాతం మహిళలు ఉన్నారు.. ఉమెన్ ట్రాఫికింగ్ కు సంబంధించి కేంద్ర నిఘా వర్గాలు పవన్ కు చెప్పి ఉంటే ఆ ఆధారాలను కోర్టుకు వెల్లడించాలని అంటున్నారు. ప్రభుత్వానికి సహాయకులుగా ఉన్న వాలంటీర్లపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు సరికాదు.. పవన్ వ్యాఖ్యల్లో ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర దాగి ఉందని.. పవన్ వెనుక ఎవరున్నారో స్పష్టం చేయాలన్నారు. వదంతులతో ప్రజలను రెచ్చగొట్టి వాలంటీర్లపై తిరగబడేలా వ్యాఖ్యలు చేసిన పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తిని కోరినట్టు వెల్లడించారు బాధిత వాలంటీర్ తరపు న్యాయవాదులు.

జయభేరి సినిమా

# మై డియర్ తారక్.. స్ఫూర్తినిచ్చే మీ కలలు నిజమవ్వాలి..

## మంత్రి కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మెగాస్టార్



మంత్రి కేటీఆర్‌కు మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. స్ఫూర్తినిచ్చే మీ కలలు నిజమవ్వాలని, మీ ప్రయాణంలో మీరు వేసే ప్రతి అడుగుకు ఆశీర్వాదాలు ఉంటాయంటూ ట్వీట్ చేశారు. 'మై డియర్ తారక్.. మీరు డైనమిక్ లీడర్. తామంతా ఎల్లప్పుడూ ప్రేమించే నిజమైన స్నేహితులు. మీరు ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలి. అలాగే స్ఫూర్తినిచ్చే మీ కలలు నిజమవ్వాలి. మీ ప్రయాణంలో మీరు వేసే ప్రతి అడుగుకు ఆశీర్వాదాలు ఉంటాయి.. హ్యాపీ బర్త్ డే.' అంటూ చిరంజీవి తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు.

# ఖుషీ ఖుషీగా విజయ్ దేవరకొండ.. ఖుషి టైటిల్ సాంగ్ టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం ఖుషి నిన్ను కోరి, మజిలీ లాంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన శివనిర్వాణ దర్శకత్వం వహిస్తున్నాడు. సమంత ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే ఖుషి నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లతోపాటు ఫస్ట్ సింగిల్ నా రోజా నువ్వే ఆరాధ్య పాటలకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. నా రోజా నువ్వే మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ ట్రెండింగ్ సాంగ్స్ జాబితాలో టాప్‌లో నిలుస్తోంది. కాగా మేకర్స్ ఈ మూవీ నుంచి థర్డ్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ఖుషి టైటిల్ సాంగ్‌ను జులై 28న లాంఛ్ చేస్తున్నట్టు తెలియజేశారు. బ్లూ డ్రెస్‌లో ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న విజయ్ దేవరకొండ లుక్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహబ్ టీం ఇప్పటికే ఖుషి నువ్ కనబడితే.. ఖుషి నీ మాట వినబడితే.. అంటూ సాగే ట్యూన్‌తో అదిరిపోయే మ్యూజికల్ అప్‌డేట్ అందించాడు. ఈ ట్యూన్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మ్యూజిక్ లవర్స్. ఈ చిత్రాన్ని తెలుగుతోపాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. ఖుషి చిత్రాన్ని సెప్టెంబర్ 1న సినిమా విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ లాంఛ్ చేసిన స్పెషల్ పోస్టర్ అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో ఈ చిత్రంలో సచిన్ ఖడేకర్, మురళీ శర్మ, లక్ష్మి, అలీ, రోహిణి, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కన్నడ యాక్టర్ జయరాం, శరణ్య ప్రదీప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# వీరాభిమానిని.. అన్ని సినిమాలు చూశాను

అల్లు అర్జున్‌కు వీరాభిమానిని.. అతడు నటించిన అన్ని సినిమాలు చూశాను అని ధోనీ భార్య సాక్షి సింగ్ అనడం విశేషం. ఎల్‌జీఎం మూవీ ప్రమోషన్లలో భాగంగా ఆమె మాట్లాడింది. టాలీవుడ్ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ పై ప్రశంసలు కురిపించింది టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీ భార్య సాక్షి. ధోనీ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్ లో నిర్మించిన తొలి సినిమా లెట్స్ గెట్ మ్యారీడ్ (ఎల్‌జీఎం) ప్రమోషన్లలో భాగంగా హైదరాబాద్ వచ్చిన ఆమె.. బన్నీ నటించిన అన్ని సినిమాలు తాను చూసినట్లు చెప్పడం విశేషం. సాక్షితోపాటు ధోనీ కూడా ఈ మూవీ ప్రమోషన్ల కోసం హైదరాబాద్ వచ్చాడు. ఈ సందర్భంగా సాక్షి మాట్లాడుతూ.. తెలుగు సినిమాల గురించి స్పందించింది. తాను అల్లు అర్జున్ కు వీరాభిమానిని, అతడు నటించిన అన్ని సినిమాలు యూట్యూబ్ లో చూశానని చెప్పింది. ఆమె మాటలు విన్న అల్లు అర్జున్ ఫ్యాన్స్.. తెగ సంబరపడి పోతున్నారు. నిజానికి బన్నీకి నార్త్ లో ఫ్యాన్స్ బాగానే ఉన్నారు. అతడు నటించిన అన్ని సినిమాలు హిందీలో డబ్ అయ్యాయి. ఈ సినిమాలకు యూట్యూబ్ లో మంచి డిమాండ్ ఉంది. అక్కడి సినిమా ప్రేక్షకులు అల్లు అర్జున్ సినిమాలను ఎగబడి చూస్తారు. వాళ్లలో సాక్షి ధోనీ కూడా ఉండటం విశేషం. ఇక లెట్స్ గెట్ మ్యారీడ్ మూవీ విషయానికి వస్తే ఈ సినిమా తమిళంలో రూపొందింది. అయితే తమిళంతో పాటు తెలుగులోనూ వచ్చే శుక్రవారం (జులై 28) రిలీజ్ కాబోతోంది. రమేష్ తమిళ్‌మణి సినిమాను డైరెక్ట్ చేశాడు. అయితే ఎల్‌జీఎం మూవీకి తెలుగులో గట్టి పోటీనే ఉంది. అదే రోజు పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన బ్రో రిలీజ్ కాబోతోంది. ఎల్‌జీఎం మూవీ శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంది. కేవలం 37 రోజుల్లోనే షూటింగ్ పూర్తవడం విశేషం. అత్యంత వేగంగా షూటింగ్ పూర్తి చేసుకున్న తమిళ సినిమా ఇదే అని ఇంతకుముందే ధోనీ కూడా చెప్పాడు.



# కొత్త లుక్‌లో ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తూ..

టాలీవుడ్ స్టార్ నటి సమంత.. ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ ఇవ్వనున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం తన చేతిలో ఉన్న ప్రాజెక్టులను సైతం పూర్తి చేసింది. విజయ్ దేవరకొండతో ఖుషి బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ తో కలిసి 'సిటాడెల్' వెబ్ సిరీస్ ను అతి కష్టం మీద కంప్లీట్ చేసేసింది. ఆ తర్వాత కోయంబత్తూర్ లోని ఇషా ఫౌండేషన్ లో కొంత సమయాన్ని గడిపింది. కాగా, తాజాగా సామ్ తన కొత్త లుక్ ను అభిమానులకు పరిచయం చేసింది. తన హెయిర్ ను పూర్తిగా కట్ చేసి.. షార్ట్ హెయిర్ తో క్యూట్ లుక్ తో అభిమానుల్ని ఆశ్చర్యపరిచింది. ఇందుకు సంబంధించిన వీడియోను సామ్ ఇన్ స్టాగ్రామ్ ద్వారా పంచుకుంది. వీడియోలో బీచ్ వద్ద షార్ట్ హెయిర్ తో చిరునవ్వులు చిందిస్తూ కనిపించింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఇది చూసిన అభిమానులు సామ్ కొత్త లుక్ కు ఫిదా అవుతున్నారు. 'సామ్.. చాలా క్యూట్ గా ఉన్నావు'. 'చాలా అందంగా.. సంతోషంగా కనిపిస్తున్నావు' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు సామ్ ప్రస్తుతం వెకేషన్ కి వెళ్లినట్లు తెలుస్తోంది. తన స్నేహితులతో కలిసి బాలి దేశానికి వెళ్లింది. అక్కడ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నటువంటి ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ సరసన ఖుషి చిత్రంలో నటించింది. ఈ సినిమా సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ తో కలిసి 'సిటాడెల్' వెబ్ సిరీస్ లోనూ నటించింది. ఈ సిరీస్ షూటింగ్ ను ఇటీవలే కంప్లీట్ చేసింది సామ్. త్వరలో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక సమంత గత కొన్ని రోజులుగా మయోసైటిస్ అనే డిసీజ్ తో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ డిసీజ్ కారణంగా 'యశోద' చిత్రం తర్వాత కాస్త విరామం తీసుకున్న సామ్.. ఆ తర్వాత 'శాకుంతలం' సినిమాను కంప్లీట్ చేసింది. ఆ వెంటనే ఖుషి, సిటాడెల్ వెబ్ సిరీస్ ను అతి కష్టం మీద పూర్తి చేసింది. ఇక ప్రస్తుతం తన దృష్టి అంతా ఆరోగ్యంపై పెట్టాలనుకుంటోంది. ఇందులో భాగంగానే సామ్ మెరుగైన చికిత్స కోసం అమెరికా వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంది. ఈ నేపథ్యంలో ఖుషి, సిటాడెల్ తర్వాత ఏ సినిమాలకు సైన్ చేయలేదు. ముందుగా ఒప్పుకున్న ప్రాజెక్టులకు సంబంధించిన అడ్వాన్స్ ను కూడా వెనక్కి తిరిగి ఇచ్చేసిందంటూ ఇప్పటికే వార్తలు వస్తున్నాయి.



# అనుపమను ఫ్లర్ట్ చేస్తున్న టిల్లు..

సిద్ధూ జొన్నలగడ్డ నటించిన డీజే టిల్లు మూవీ గతేడాది ఎంతటి సంచలన విజయం సాధించిందో మనకు తెలుసు. సిద్ధూ డైలాగ్ డెలివరీ ప్రేక్షకుల మదిలో అలా నిలిచిపోయింది. ఇప్పుడా నవ్వులను రెట్టింపు చేయడానికి అదే టిల్లు ఇప్పుడు టిల్లూ స్క్వేర్ మూవీతో మన ముందుకు వస్తున్నాడు. టికెటే కొనకుండా అనే ఆ ఫస్ట్ సింగిల్ ప్రోమో చూస్తుంటే డిజే టిల్లు.. టిల్లు స్క్వేర్ ఎందుకు అయ్యాడో అర్థమవుతుంది. బబ్లీ గర్ల్ అనుపమ పరమేశ్వరన్ ను ఫ్లర్ట్ చేస్తూ కనిపిస్తాడు సిద్ధూ. "మనసు విరిగిన ట్టున్నది ఎక్కడనో.. ఉన్నడా బాయ్‌ఫ్రెండు" అంటూ అడుగుతాడు సిద్ధూ. తన షూను క్లీన్ చేసుకుంటూ కాస్త బాధలో ఉన్నట్లు కనిపించిన అనుపమతో మాట కలుపుతాడు. "ఆ.. ఉంటే నా షూ నేనేస్కొని పోతా.. లేకుంటే నిన్నేస్కొని పోతా" అంటూ తన మార్క్ డైలాగ్ కొడతాడు. ఇప్పుడే కలిశాం.. అప్పుడే ఓపెన్ గా ఫ్లర్ట్ చేస్తావా అని అనుపమ అడుగుతుంది. ఓపెన్ గా అంటే.. ఫ్లర్ట్ చేస్తుంటే నీకు తెలియాలి కదా.. లేకుంటే చేసి ఉపయోగం ఏమున్నది అంటాడు సిద్ధూ. ఇలా వీళ్లిద్దరి మధ్య డిస్కషన్ నడుస్తుండగానే.. పోయిన సారి అంతయిన కూడా సిగ్గురాలే టిల్లుకి అంటూ అతని ఫ్రెండ్ అంటాడు. వెంటనే బ్యాక్‌గ్రౌండ్ లో మ్యూజిక్ స్టార్ట్ అవుతుంది. ఫంక్‌టాస్టిక్ ట్రాక్ ఆఫ్ ద ఇయర్ ఈజ్ హియర్.. ఫుల్ సాంగ్ టికెటే కొనకుండా బుధవారం రిలీజ్ కానున్నట్లు మేకర్స్ వెల్లడించారు.





# శరవేగంగా సదా 'నంద'

సదా సినిమా, స్కై ఆర్ట్స్ పతాకాలపై గోణుగుంట్ల విజయ్ కుమార్ సమర్పణలో సదా హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'నంద'. కళ్యాణ్ ఎర్రగుంట్ల నిర్మిస్తోన్న ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ లాంచ్ చేశారు. చిత్ర కథానాయకుడు, దర్శకుడు మాట్లాడుతూ..''నేను హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో 'నంద' చిత్రాన్ని డైరక్ట్ చేస్తున్నా. మదర్ సెంటిమెంట్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్ టైనర్ చిత్రమిది. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా తెరకెక్కిస్తున్నాం. ప్రస్తుతం మా చిత్రం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. చరణ్ అర్జున్ మా చిత్రానికి నాలుగు అద్భుతమైన పాటలు సమకూర్చారు. త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తాం'' అన్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com